జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 175 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఏఐ ముప్పులపై ఐరాస చీఫ్ గుటెరస్ ఆందోళన

**ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాలని పిలుపు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భద్రత విషయంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ సాంకేతికత వల్ల ఎదురయ్యే ముప్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీదారులు పరస్పరం సహకరించుకోవాలని

మిగతా 2లో..

## ఎస్ఐ అభ్యర్థులకు నవంబర్ 29న ప్రాథమిక పరీక్ష

**కానిస్టేబుల్ అభ్యర్థులకు డిసెంబర్ 20న రాతపరీక్ష**

**పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలు విడుదల**

హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్పీఆర్బీ) విడుదల చేసింది. ఎస్ఐ అభ్యర్థులకు నవంబర్ 29న ప్రాథమిక పరీక్ష, కానిస్టేబుల్ అభ్యర్థులకు డిసెంబర్ 20న

మిగతా 2లో..

### మహనీయుల పోరాటాలు

# కొత్త తరానికి స్ఫూర్తి

## హైదరాబాద్ విలీనం కోసం మహనీయుల బలిదానాలు



**ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు**

**అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహణ**

**పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద నివాళులు**

**జాతీయ జెండాను ఎగురవేసిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్**

హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. 1947 ఆగస్టు 15 నుంచి జాతి నిర్మాణం కోసం పోరాటం మొదలైందని తెలిపారు. హైదరాబాద్ విముక్తి కోసం 1948లో ఆపరేషన్ పోలో చేపట్టారని, పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. భారత్‌లో హైదరాబాద్ అంతర్భాగం కావడానికి మహనీయులు బలిదానాలు చేశారని స్మరించుకున్నారు. హైదరాబాద్ విముక్తిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కృషి ఎంతో ఉందని, అది బలమైన భారత్ నిర్మాణానికి దోహదం చేసిందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మిగతా 2లో..

### రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను

# కల్లోలపరిచాయి

రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన

అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం

ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో అధికారికంగా నిర్వహణ

గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు


హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి

మిగతా 2లో..



### సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా

# భారత్




ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు

మిషన్ 2.0కు భారీగా నిధులు కేటాయింపు

ఢిల్లీ డిక్లరేషన్ భారత్ ఎదుగుదలకు నిదర్శనం..

సెమీకాన్ ఇండియా 2026 ఐదో ఎడిషన్‌లో ప్రధాని

**దిల్లీలో ప్రారంభమైన సెమీకాన్ ఇండియా 2026**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి): సెమీకండక్టర్ రంగంలో భారత్ శరవేగంగా ముందుకు వెళ్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచ చిప్ తయారీకి కొత్త, నమ్మకమైన కేంద్రాల అవసరం పెరుగుతున్న సమయంలో భారత్ గ్లోబల్ హబ్‌గా సిద్ధమవుతోందని చెప్పారు. దేశంలో సెమీకండక్టర్ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని, దీంతో ఆవిష్కరణలు, పెట్టుబడులు, ఆర్థిక వృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దిల్లీలో గురువారం ప్రారంభమైన సెమీకాన్ ఇండియా 2026 ఐదో ఎడిషన్‌లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. సెమీకండక్టర్ తయారీకి ప్రపంచ దేశాలు కొత్త, విశ్వసనీయ ప్రాంతాలను వెతుకుతున్నాయని మోదీ చెప్పారు. భారత్ కూడా చిప్ తయారీకి ప్రాధాన్య కేంద్రంగా ఎదిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. తయారీదారులు విజయవంతం కావడానికి అవసరమైన విధానాలు, నిబంధనలు, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ఇప్పటికే దేశంలో 12 చిప్ తయారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని ప్రధాని వెల్లడించారు. రానున్న దశలో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని

మిగతా 12లో..

## జేఈఈ మెయిన్-2027 షెడ్యూలు విడుదల

**జనవరి 22 నుంచి తొలి విడత పరీక్షలు**

**ఏప్రిల్ లో రెండవ విడత పరీక్షలు..**

**అక్టోబర్ 2026లో రిజిస్ట్రేషన్లు ప్రారంభం**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ - 2027 షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. విద్యార్థుల సౌలభ్యం కోసం పరీక్షల తేదీలను ముందుస్తుగానే ప్రకటించింది. వచ్చే ఏడాది కూడా ఈ పరీక్షలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్ - 2027 మొదటి విడత పరీక్షలు జనవరి 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో జరగనున్నాయి. ఏప్రిల్ నెలలో నిర్వహించే రెండో విడత పరీక్షా తేదీలను ఎన్‌టీఏ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఈ పరీక్షలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ

మిగతా 2లో..


### మొదలైన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ

# ఎన్నికల ప్రక్రియ

**ఈనెల 20న ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు**

**నవంబరు 6 వరకు దరఖాస్తులు స్వీకరణ**

**డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల**



హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలు 2027 మార్చిలో ఖాళీ కానున్న నేపథ్యంలో కొత్త ఓటర్ల జాబితా తయారీకి ఎన్నికల అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు 2026 నవంబర్ 1ని అర్హత తేదీగా నిర్ణయించారు. ఈ నియోజకవర్గాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే

మిగతా 12లో..

## సంగారెడ్డి జిల్లాలో విషాదం

**టీచర్ తెచ్చిన పాత బిర్యానీ తిన్న విద్యార్థులు**

**40 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్!**

**భయంతో ఉపాధ్యాయుడికి గుండెపోటు!**

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోడి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తీవ్ర ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపుతోంది. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల సైన్స్ టీచర్ వెంకటేశం అందించిన బిర్యానీ తిని 40 మందికి పైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

మిగతా 2లో..



### 22ఏపై వదిలిపెట్టే

# ప్రసక్తే లేదు

- బీఆర్ఎస్‌పై బురద చల్లి తప్పించుకునే ప్లాన్
- లక్షల కోట్ల రూపాయల భూదోపిడికి పన్నాగం
- అందుకే ధరణిని మూసివేసి భూభారతి పోర్టల్
- కేసీఆర్ ఫామ్ హౌస్ పై సిఎం తప్పుడు లెక్కలు
- కేసీఆర్ పుట్టినప్పుడే వందల ఎకరాల ఆస్తి
- కేసీఆర్‌కి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి
- గోడలపై రాతలు రాసుకున్నవ్ రేవంత్ రెడ్డి
- నీకు జూబ్లిహిల్స్‌లో ప్యాలెస్ ఎలా వచ్చింది?
- నీకు నీ తమ్ముళ్లకు ఆస్తులు ఎలా వచ్చాయి?
- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శనాస్త్రాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ..ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కారు తీసుకొచ్చిన కొత్త భూమి చట్టం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం అసెంబ్లీలో చేసిన విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కేవలం లక్షల కోట్ల రూపాయల భూదోపిడికి పాల్పడేందుకే ధరణిని మూసివేసి భూభారతిని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ నిప్పులు చెరిగారు కేటీఆర్. గతంలో కేసీఆర్ ఫామ్ హౌస్ వెయ్యి ఎకరాలు అని తప్పుడు ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి నిన్నటి అసెంబ్లీలో వందల ఎకరాలు అని లెక్కలతో సహా

మిగతా 12లో..



## కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై రెవెన్యూ విచారణ..

- రికార్డుల పరిశీలన, శాటిలైట్ మ్యాప్‌లతో ఆరా
- రేవంత్ రెడ్డి పంపియగానే వచ్చి నువ్వు సర్వే చేస్తవా..?
- నిన్న మొన్న లేనిది ఈ రోజు ఎందుకు చేస్తున్నవ్ నువ్..
- 325 ఎక్కడకు పోలేదు.. ఇక్కడే ఉంది..
- మీరెలాంటి సర్వే చేసేందుకు అధికారం లేదు
- భూములు మావి ఎక్కడికి పోలేదు.. మంచిగనే ఉన్నయ్
- కేసీఆర్‌కు ఈ భూములతో ఇంచు కూడా సంబంధం లేదు
- 1000 ఎకరాల ఫాంహౌస్ ఉందనే మాటలన్నీ అబద్ధాలే
- కేసీఆర్ ఇంచు కూడా మా భూములను కబ్జా చేయలేదు
- సర్వేకు వచ్చిన రెవెన్యూ అధికారితో రైతుల వాగ్వాదం

హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల వ్యవహారం మరోసారి తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపూర్


మిగతా 2లో..

## ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాల్లేవ్

- నిషేధం బోర్డులు పెట్టిన అధికారులు
- ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాల వివాదం
- పిఓపి విగ్రహాలను నిమజ్జనం బ్యాన్
- మట్టి విగ్రహాలకు మాత్రం అనుమతి

హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో వినాయక చవితి వేడుకలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ప్రతి ఏటా తలెత్తే హుస్సేన్‌సాగర్ నిమజ్జనం వివాదం మళ్లీ తీవ్రరూపం దాల్చింది. ట్యాంక్ బండ్ పైభాగాన ఎలాంటి నిమజ్జనాలు నిర్వహించకూడదని జీహెచ్ఎంసీ , హైదరాబాద్ పోలీసులు స్పష్టమైన ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయగా.. శతాబ్దాలుగా వస్తున్న సంప్రదాయ స్థలమైన ట్యాంక్ బండ్‌పైనే నిమజ్జనాలు జరిపి తీరతామని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తెగేసి చెప్పింది. అధికారుల హెచ్చరికలు ఒకవైపు, ఉత్సవ సమితి హెచ్చరికలు మరోవైపు ఉండటంతో, అసలు కోర్టు తీర్పులేమిటి, హుస్సేన్‌సాగర్‌లో ఏ తరహా విగ్రహాలను నిమజ్జనం చేయడానికి అనుమతి ఉందనే అంశంపై సగటు భక్తుల్లో తీవ్ర అయోమయం నెలకొంది. హుస్సేన్‌సాగర్‌లో విగ్రహాల నిమజ్జనంపై ప్రధానంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు , మట్టి విగ్రహాల మధ్య వ్యత్యాసాన్ని చట్టం స్పష్టంగా నిర్వచించింది. 2021లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ప్రకారం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా హుస్సేన్‌సాగర్‌తో పాటు ఎలాంటి సహజ జలాశయాలలోనూ పిఓపి

మిగతా 2లో..



# సంపాదకీయం

## యుద్ధంతో అమెరికాలో ఆర్థిక భారం

గర్జించినంత మాత్రాన పిల్లి పులి కాదనేది నానుడి. గొప్పలకుపోయి నేడు అదే జరిగింది అమెరికా పరిస్థితి. యుద్ధం అనగానే జబ్బలు చరుచుకుంటూ ముందుండి ఇజ్రాయిల్ కు సాయమందిస్తున్న అమెరికా అన్ని కోల్పోయి ఆర్థికంగా దీలాపడిపోయింది. ఇరాన్‌పై అమెరికా కొనసాగిస్తున్న యుద్ధం ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై భారీ భారాన్ని మోపుతోంది. ఈ ఆర్నెల్లలో ఈ యుద్ధానికి అమెరికా సుమారు 38 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు కాంగ్రెస్‌కు చెందిన నిష్పక్షపాత సంస్థ కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ తాజా నివేదికలో వెల్లడించింది. యుద్ధం కొనసాగితే ఖర్చు నెలకు మరో 3 బిలియన్ డాలర్ల చొప్పున పెరిగే అవకాశం ఉ ందని అంచనా వేసింది. ఈ లెక్కలు 2026 ఆగస్టు 1 వరకు జరిగిన వ్యయాలను ఆధారంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. యుద్ధం కారణంగా అమెరికాలో ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపింది. 2027 తొలి మూడు నెల్లలో ద్రవ్యోల్బణం సుమారు 0.5 శాతం మేర పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి చుట్టూ ఏర్పడిన ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాలకు అంతరాయం ఏర్పడటం ధరలపై ఒత్తిడి పెంచుతోంది. యుద్ధంలో భారీగా ఆయుధాలను వినియోగించడం వల్ల అమెరికా సైనిక నిల్వలు కూడా తగ్గుతున్నాయి. ముఖ్యంగా దీర్ఘశ్రేణి ఖచ్చితత్వ క్షిపణులు సహా కీలక ఆయుధాల వినియోగం వేగంగా పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఈ నిల్వలను తిరిగి భర్తీ చేయడానికి ఐదేళ్ల వరకు సమయం పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో చైనా–తైవాన్ వంటి మరో పెద్ద సైనిక సంక్షోభం తలెత్తితే అమెరికా సైన్యం తక్షణమే స్పందించే సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జూలైలో సెనేట్ విచారణ సందర్భంగా అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఆయుధ నిల్వలను తిరిగి నింపేందుకు దాదాపు 90 బిలియన్ డాలర్ల అత్యవసర నిధులు అవసరమని కోరారు. ఆయుధాల కొరత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉండగా, ఆడిటర్లకు రక్షణ శాఖ పూర్తిస్థాయిలో సహకరించలేదని నివేదిక పేర్కొంది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన మార్గమైన హోర్ముజ్ జలసంధి చుట్టూ దాడులు, ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. యుద్ధానికి ముందు ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ఈ మార్గం గుండా రవాణా అయ్యేది. సరఫరాలు తగ్గడంతో చమురు, డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే తాజా లెక్కల్లో ఇటీవల జరిగిన కొన్ని హోర్ముజ్ దాడులు, అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల ఖర్చు పూర్తిగా చేర్చలేదు. అలాగే యుద్ధానికి నిధులు సమకూర్చేందుకు భవిష్యత్తులో తీసుకునే రుణాల వడ్డీ వ్యయాలు కూడా ఇందులో లేవు. దీంతో వాస్తవ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా ఆర్థిక లోటు భారీ స్థాయిలో ఉంది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి 11 నెల్లలో ఫెడరల్ బడ్జెట్ లోటు 2 ట్రిలియన్ డాలర్లకు చేరిందని సెప్టెంబర్ 9న తెలిపింది. ఈ నేపథ్యంలో ఇరాన్ యుద్ధానికి పెరుగుతున్న వ్యయం ప్రభుత్వ ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతోంది. ఇరాన్ యుద్ధంలో ఇప్పటివరకు 18 మంది అమెరికా సైనికులు మరణించినట్లు పేర్కొంది. యుద్ధం కొనసాగుతున్న కొద్దీ మానవ నష్టం, ఆయుధాల పునఃభర్తీ, ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం, ప్రభుత్వ వ్యయం వంటి అంశాలు అమెరికాకు కీలక సవాళ్లుగా మారుతున్నాయి. ఇరాక్, అఫ్ఘనిస్తాన్ యుద్ధాలతో పోలిస్తే ప్రస్తుత వ్యయం ఇంకా చాలా తక్కువగానే ఉన్నప్పటికీ, ఆరు నెల్లలోనే 38 బిలియన్ డాలర్ల వ్యయం, నెలకు మరో 3 బిలియన్ల పెరుగుదల అంచనా వేయడం అమెరికా ఆర్థిక, రక్షణ వ్యవస్థలపై యుద్ధ ప్రభావం ఎంత వేగంగా పెరుగుతుందో సూచిస్తోంది. ఇక ముమ్ముందు కూడా మరింత సంక్షోభంలోకి వెళ్ళే పరిస్థితి లేకపోలేదని నిపుణులు సూచిస్తున్నారు. ఏదేమైనా ఇలా యుద్ధాల వల్ల కేవలం అమెరికాకు మాత్రమే కాదు చాలా దేశాలపై కూడా పెను ఆర్థిక ప్రభావం పడే అవకాశాలున్నాయి. అలాంటప్పుడు అమెరికానే ఇలాంటి యుద్ధాలకు దారి తీయకుండా సామరస్య ధోరణితో వెళ్ళేలా సమస్యను పరిష్కరించి పెద్దన్న పాత్రను పోషించేలా ఉండాలని భావిస్తున్నారు.

## సంగారెడ్డి జిల్లాలో విషాదం

మొదటిపేజీ తరువాయి..

టీచర్ వెంకటేశం తన పుట్టినరోజు సందర్భంగా క్రితం రోజు రాత్రి మిగిలిపోయిన పాత బిర్యానీని ఈరోజు విద్యార్థులకు వడ్డించారు.బిర్యానీ తిన్న 50 మంది విద్యార్థుల్లో దాదాపు 40 మందికి పైగా వాంతులు, విరోచనాలు, కడుపునొప్పితో విలవిలలాడారు. బాధితులను ముందుగా మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ఆపై మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించారు.సదాశివపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి 18 మంది విద్యార్థులు సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి 12 మంది విద్యార్థులు సదాశివపేట వెంకటేశ్వర ప్రైవేట్ ఆస్పత్రి 9 మంది విద్యార్థులు విద్యార్థుల పరిస్థితిని చూసి, తీవ్ర ఆందోళనకు గురైన టీచర్ వెంకటేశం సదాశివ పేట ఆసుపత్రి ప్రాంగణంలోనే కుప్పకూలిపోయారు. గుండెపోటు రావడంతో ఆయనను సంగారెడ్డిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉంది.బాధ్యతారాహిత్యంగా నిల్వ ఉన్న ఆహారాన్ని పిల్లలకు పెట్టిన ఉపాధ్యాయుడి తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.



## ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాల్లేవ్

మొదటిపేజీ తరువాయి..

విగ్రహాలను నిమజ్జనం చేయకూడదు. పిఓపి విగ్రహాల కోసం నగరవ్యాప్తంగా ప్రత్యేకంగా నిర్మించిన బేబీ పాండ్స్ లో మాత్రమే నిమజ్జనం జరపాలని ఆదేశించింది. అయితే, పర్యావరణ అనుకూలమైన మట్టి విగ్రహాలకు మాత్రం హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనానికి అనుమతి ఉంది. ఈ క్రమంలోనే ట్యాంక్ బండ్ ప్రధాన వివాద స్పదంగా మారింది. ట్రాఫిక్ సమస్యలు, భద్రత , సరస్సు పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని అప్పర్ ట్యాంక్ బండ్ నుంచి నేరుగా విగ్రహాలను నీటిలో వేయడాన్ని హైకోర్టు నిషేధించింది. అందుకోసమే అధికారులు ట్యాంక్ బండ్ వెంట 10 అడుగుల ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి, ఫ్లెక్సీ బోర్డులు తగిలించారు. దీనికి ప్రత్యామ్నాయంగా పిఓపి రహిత, మట్టి విగ్రహాల నిమజ్జనం కోసం హుస్సేన్‌సాగర్ తీరంలోని ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ పరిసరాల్లో ప్రత్యేక క్రేన్లను అందుబాటులో ఉంచారు. అయితే, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మాత్రం అధికారుల నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ట్యాంక్ బండ్ అనేది సాంప్రదాయక నిమజ్జన కేంద్రమని, అక్కడ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తోంది. అధికారులు తొలగించకపోతే తామే స్వయంగా ఆ బోర్డులను తీసివేసి, యథావిధిగా ట్యాంక్ బండ్‌పై నుంచే నిమజ్జనం జరిపి తీరతామని హెచ్చరించింది. పిఓపి , మట్టి విగ్రహాలనే భేదం లేకుండా ఉత్సవ మూర్తులన్నింటినీ హుస్సేన్‌సాగర్‌లోనే నిమజ్జనం చేయాలనేది ఉత్సవ సమితి ప్రధాన డిమాండ్. వాస్తవానికి గడచిన కొన్నేళ్లుగా ఇది ఒక పరిపాటిగా మారిపోయింది. ప్రతి ఏటా నిమజ్జనానికి కొద్దిరోజుల ముందు పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం లేదంటూ బోర్డులు పెట్టడం, ఆ తర్వాత నిమజ్జనం రోజున విపరీతమైన భక్తుల రద్దీ, ట్రాఫిక్ ఒత్తిడి మరియు ఉత్సవ సమితుల పట్టుదల కారణంగా క్రేన్లను ఏర్పాటు చేసి అనుమతించడం జరుగుతోంది. గత ఏడాది కూడా ట్యాంక్ బండ్‌పై 12 క్రేన్లు, ఎన్టీఆర్ మార్గ్‌లో 12 క్రేన్లు, పీపుల్స్ ప్లాజా వద్ద 8 క్రేన్లను ఏర్పాటు చేసి నిమజ్జనాలు నిర్వహించారు.

## మహనీయుల పోరాటాలు

# కొత్త తరానికి స్ఫూర్తి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ సంస్కృతి మీద పాట రూపంలో అద్భుతమైన కార్యక్రమం నిర్వహించారు. నృత్య రూప ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ విమోచన దినోత్సవ వట్టడుకలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగిస్తూ నిజాం అద్భుత పాలన చేశాడన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ అసెంబ్లీలో సీఎం వ్యాఖ్యలు శోచనీయమని నిప్పులు చెరిగారు. నిజాం అంత మంచొడైతే వందేమాతరం రాంచందర్‌రావు, భాగ్యరెడ్డి వర్మ, బండి యాదగిరి, కోదాటి నారాయణ రావు, రాంజీగోండు, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణారావు, రావి నారాయణ రెడ్డి, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, ఆరుట్ల లక్ష్మినరసింహరెడ్డి, ముఖ్దుం మొహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, ప్రభాకర్‌రావు, కుమురం భీం, బోమ్మగాని ధర్మభిక్షం గౌడ్, సుద్దాల హనుమంతు, నారాయణరావు పవార్ వంటి యోధులు ఎందుకు పోరాటం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. నిజాం మీద భారత ఆర్మీ ఎందుకు యుద్ధం చేసిందో చెప్పాలని అన్నారు. రాజకీయాలు, అధికారం కోసం ఎంతకైనా దిగజారుతామనే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు.అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి నిజాం గొప్ప వాడని పొగుడుతున్నారని, ఇలాంటి వారి డీఎన్‌ఏను పరీక్షించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. తెలంగాణ చరిత్రను తెరమరుగు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలియజెప్పే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అవినీతి, ఆరోపణలు లేకుండా పాలన చేస్తుందని వివరించారు. తెలంగాణలో మార్పు కోసం రాష్ట్ర ప్రజలు ఆలోచించాలన్నారు. 13 నెలలు ఆలస్యంగా తెలంగాణ గడ్డకు స్వాతంత్ర్యం వచ్చిందన్న బండి సంజయ్, రాష్ట్ర ప్రజలపైన జరిగిన మారణకాండను పాలకులు 80 ఏళ్లుగా తొక్కి పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మజ్లీస్‌కు భయపడి, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రజాకార్ల దౌర్జన్యాలను దాచి పెట్టారని అన్నారు. రజాకార్ల సంస్థ 1940లో ప్రారంభించి హిందువులు, దేవాలయాలపై దాడులు చేశారని తెలిపారు. తెలుగు అనాగరిక భాష అని నిషేధించి పరభాష అయిన ఉర్దూను మన మీద రుద్దారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాంను పొగడటం సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. నిజాం గొప్పవాడైతే చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, మల్లు స్వరాజ్యం, రావి నారాయణ రెడ్డి వంటి వారు ఎందుకు పోరాటం చేశారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. నిజాం మంచోడు అయితే తెలంగాణ గ్రామ గ్రామన ఎందుకు బురుజులు కట్టుకున్నారో సీఎం చెప్పాలని నిలదీశారు. నిజాం పోయిన ఆయన వారసత్వమైన మజ్లీస్ పార్టీ అరాచకాలు సృష్టిస్తోందని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 1980 నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ డిమాండ్ చేస్తూ వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐదేళ్లుగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2029లో బీజేపీ ప్రభుత్వ ఆధ్యర్యంలో తెలంగాణలో ప్రతి గ్రామ గ్రామాన అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను

# కల్లోలపరిచాయి



మొదటిపేజీ తరువాయి..

పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని అభివర్ణించారు.అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ప్రజా చైతన్యాన్ని రగిలించిందని తెలిపారు. సెప్టెంబరు 17వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. సమ్మక్క–సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ తెలంగాణ గడ్డ స్వభావమని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉ ందని, నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిందన్నారు.

అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతలు చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయని గుర్తు చేశారు. ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వానికి లొంగిపోయినట్లు సీఎం తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం సెప్టెంబరు 17వ తేదీ అని గుర్తుచేశారు. సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడుతోందని చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలుగా ఉందని, దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం ఇది అధికమని అన్నారు.భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడిందని, నిజాం ఆంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు రగిలాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాటం చేశారని అన్నారు. రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నర్సింహ్ రెడ్డి, చాకలి ఐలమ్మ వంటి యోధులు పోరాటాలకు నాయకత్వం వహించడం గొప్ప విషయమన్నారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారని వివరించారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని, పెండింగ్ ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని సీఎం చెప్పారు. తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. 1.06 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, 2.25 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రకటించారు. ప్రతి కుటుంబం ఆత్మ గౌరవంతో జీవించాలనేది తమ ప్రభుత్వ ఆశయమన్నారు. హైదరాబాద్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపినట్లు గుర్తు చేశారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై రెవెన్యూ విచారణ..

మొదటిపేజీ తరువాయి..

పరిధిలోని భూములకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. భూముల సర్వే నంబర్లు, పాత రికార్డులు, ప్రభుత్వ భూములు, పట్టా భూముల వివరాలను సేకరిస్తూ రిపోర్టును తయారు చేసే పనిలో అధికారులు పడ్డారు. కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూములపై వాస్తవాలను తేల్చేందుకు విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బుధవారం రోజున అసెంబ్లీలో అధికారులను ఆదేశించిన నేపథ్యంలో ఈ ప్రక్రియ మొదలైంది. విచారణను 30 రోజుల్లో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఇందులో భాగంగా మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో పాత ఫైళ్లు, రెవెన్యూ రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. ఎర్రవల్లి, వెంకటాపూర్, పరిసర గ్రామాలకు సంబంధించిన సర్వే నంబర్లను పరిశీలించి.. ఆయా భూముల స్వరూపం, యాజమాన్య వివరాలు, గత రికార్డులను సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూములు, పట్టా భూములకు సంబంధించిన వివరాలను వేర్వేరుగా పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా ఫామ్‌హౌస్ పరిధి, దాని చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములకు సంబంధించిన రికార్డులపై అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందంటూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలోనే మొత్తం ఫామ్‌హౌస్ విస్తీర్ణం ఎంత.. అందులో పట్టా భూమి ఎంత.. ప్రభుత్వ, అసైన్డ్ భూమి ఏ మేరకు ఉంది అనే అంశాలను అధికారులు నిర్ధారించాలని ఆయన ఆదేశించారు.



ఫామ్‌హౌస్ మొత్తం విస్తీర్ణంపై కూడా స్పష్టత తీసుకురావాలని సూచించారు. అయితే.. ఈ ఆరోపణలు ప్రస్తుతం అధికారుల విచారణలో ఉన్న అంశాలే కాగా.. 388 ఎకరాల భూమి ఫామ్‌హౌస్‌లో భాగమైందా.. భూముల రికార్డుల్లో ఏవైనా అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయా.. అనే విషయాలు విచారణ పూర్తయిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. భూముల ప్రస్తుత పరిస్థితితో పాటు గతంలో వాటి పరిస్థితి ఎలా ఉండేదనే విషయాన్ని తెలుసుకునేందుకు రెవెన్యూ అధికారులు టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నట్లు సమాచారం. గూగుల్ ఎర్త్ వంటి శాటిలైట్ మ్యాప్‌లలోని పాత చిత్రాలను పరిశీలించి.. గతంలో భూముల వినియోగం ఎలా ఉండేది, ప్రస్తుతం ఏమైనా మార్పులు చోటుచేసుకున్నాయా అనే అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పాత రెవెన్యూ రికార్డులు, సర్వే నంబర్లు, భూముల ప్రస్తుత స్థితి, శాటిలైట్ చిత్రాలను సమన్వయం చేసి అధికారులు వాస్తవ పరిస్థితిని అంచనా వేయనున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే నోటీసులు జారీ చేసినట్లు అధికారికంగా నిర్ధారిత సమాచారం వెలువడే వరకు దీనిని ఖరారు చేయడం సరికాదు. అధికారులు రికార్డుల పరిశీలన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు, భూములపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ నేతలు రాజకీయ ఆరోపణలుగా కొట్టిపారేస్తున్నారు. భూముల వివరాలను అధికారిక రికార్డులు, ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇరు కుటుంబాల ఆస్తులపై న్యాయమూర్తి ఆధ్వర్యంలో విచారణ జరపాలని సవాల్ చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రెవెన్యూ అధికారులు సేకరిస్తున్న రికార్డులపై ఆసక్తి నెలకొంది. ఫామ్‌హౌస్ పరిధిలోని భూముల్లో ఏవి పట్టా భూములు, ఏవి ప్రభుత్వ భూములు, ఏమైనా అసైన్డ్ భూములు ఉన్నాయా.. రికార్డుల్లో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి మధ్య ఏమైనా తేడా ఉ ందా వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. విచారణ పూర్తయిన తర్వాత అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల వ్యవహారం రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

మరోవైపు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి కిలోమీటర్ దూరంలో సర్వే చేయడానికి రెవెన్యూ అధికారులు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక రైతులు రెవెన్యూ అధికారులను అడ్డుకున్నారు. మా భూములు మేము సాగు చేసుకుంటుంటే మీరు ఇప్పుడు ఎందుకు వచ్చి సర్వే చేస్తున్నారు అని వారిని నిలదీశారు.ఎందుకొచ్చారని రైతులు అడిగితే.. ఈ ల్యాండ్‌లో 388 ఎకరాల 5 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నది.. ఈ భూమి ఎక్కడి నుంచి ఎక్కడివరకుందనేది సర్వే చేయమని కలెక్టర్ ఆదేశించారని రెవెన్యూ అధికారి చెప్పగా.. ఇంతకు ముందు ఎన్నిసార్లు చేసిన్రు. సార్ ఉన్నప్పుడు నాలుగు సార్లు చేసిన్రు.. ఇప్పుడు మళ్లీ కొత్తగా ఎందుకు సర్వే చేస్తున్నరు అక్కడే ఉన్న ఓ రైతు ప్రశ్నించారు. సర్వే నంబర్‌లో మన భూమి ఉందా లేదా.. అనేది చూస్తున్నం.. అవన్నీ తర్వాత చెప్తమని సదరు అధికారి సమాధానం చెప్పడాన్ని దాటవేస్తుంటే.. అసెంబ్లీలో నిన్న రేవంత్ రెడ్డి ప్రకటించినట్టుగా చేస్తున్నరా.. మరి దేనికోసం చేస్తున్నరని మాకు డౌట్ ఉ ంటది కదా అని రైతు అడిగారు.325 సర్వే నంబర్‌లో మీకేమైనా సమస్య వచ్చిందా..? వేరేవాళ్లు ఎవరైనా వచ్చి కబ్జా చేసిన్రా.. చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంపియగానే వచ్చి నువ్వు సర్వే చేస్తవా..? నిన్న మొన్న లేనిది ఈ రోజు ఎందుకు చేస్తున్నవ్ నువ్.. 325 ఎక్కడకు పోలేదు.. ఇక్కడే ఉంది.. మీరెలాంటి సర్వే చేసేందుకు అధికారం లేదు సార్.. భూములు మావి ఎక్కడికి పోలేదు.. మంచిగనే ఉన్నయ్ సార్.. ఇంతకుముందు ఎర్రవెల్లి ఎట్లుండే.. ఇక్కడ పంటలు పండించుకొని బతికేటోడు ఎవడు వీళ్లకు తెల్వదా అని ప్రశ్నించాడు. ఈ నేపథ్యంలో స్థానిక రైతు ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. మా 325 సర్వే నంబర్ భూములకు, కేసీఆర్‌కు ఈ భూములతో ఇంచు కూడా సంబంధం లేదన్నాడు. ఇక్కడ 1000 ఎకరాల ఫామ్‌హౌస్ ఎక్కడ ఉంటది.. ఉంటే కొలచుకోమని రేవంత్ సర్కార్‌కు సూచించాడు. మా జోలికైతే కేసీఆర్ సార్ రాలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి వచ్చి మా భూములు లాక్కపోతా అంటే జమానాలో ఇందిరమ్మ ఇచ్చిన జాగాలను ఎట్లా లాక్కుపోతడు.. మరి మాకు ఎక్కడ చూపిస్తడో చూపియాలి.. భూములను మేమెట్లా ఇస్తం.. ప్రాణం పోయినా మా భూములు మాత్రం ఇవ్వము.. ఆ భూమిలనే ప్రాణం పోతదంటూ హెచ్చరించాడు. ఓ రైతు మీడియాతో మాట్లాడుతూ.. ఈ భూముల్లో మా తాత ముత్తాతల నుంచే ఉన్నరు. ఇయ్యాళ్ల వచ్చి మా భూములను వేరేవాళ్లకు పంచుతా అంటే ఎట్లా రానిస్తమని అన్నాడు. మేం బతకలేకపోతున్నం.. ఒక ఊరోళ్లను మా ఊరికి రానివ్వాలంటే వాళ్లను ఇక్కడికెట్లా రానిస్తం. సారేమన్నా గుంటెడె భూమి తీసుకుంటే ఆయనను ఏమైనా అనొచ్చు. సార్ ఏం తీసుకోకుండా మా భూములను మంచిగ చేసిండు.. ఈ భూములకు, కేసీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదు. కేసీఆర్‌కు 1000 ఎకరాల ఫాంహౌ స్ ఉందనే మాటలన్నీ పుట్టించినవే.. కేసీఆర్ మాకెప్పుడూ కూడా ధోకా చేయలేదు.. ఏం కూడా గుంజుకుంటా అనలేదు.. రేవంత్ రెడ్డి వచ్చి గుంజుకుంటా అంటే మేమెట్లా బతకాలి.. ఇక్కడికి ఎట్లా రానిస్తం.. ఒక్క కుటుంబంలోనే ఇద్దరు, ముగ్గురు, నలుగురు పిల్లలున్నరు.. ఒక ఎకరంలోనే వీళ్లంతా ఎట్లా బతుకుతరు.. ఈయనొచ్చి గుంజుకుంటా అంటే మేమెక్కడికి పోవాలే.. అని ఫైర్ అయ్యాడు.మా దళిత భూములు గుంజుకుని వేరే దళితులకు ఇస్తానంటే మేం విషం పోసుకొని చావాలా..? అని రేవంత్‌ను మరో రైతు ప్రశ్నించారు. మా తాతల కాలం నుండి ఈ భూములు మేమే చేస్తున్నాం. ఈ భూముల్లో సాగు చేస్తూ 300 దళిత కుటుంబాలు బతుకుతున్నారు. ఈ భూముల్లో గుట్టలు ఉండేవి.. కేసీఆర్ మా ఊరును దత్తత తీసుకున్నాక భూములను చదును చేసి, డ్యాం కట్టాడు.. ముందు ఒక్క చుక్క నీరు లేకుండేది.. ఇప్పుడు వరి పొలాలు పెట్టుకొని సాగు చేస్తున్నాం కేసీఆర్ వేరే వారు అమ్మిన భూములనే కొన్నాడు కానీ ఇంచు కూడా కబ్జా చేయలేదన్నాడు. మా భూములు మేమే చేస్తున్నాం.. మా భూములు వేరే వాళ్లకి ఇస్తామంటే మేమేం కావాలి..? మా కుటుంబాలు ఏం కావాలి..? అని రేవంత్ సర్కార్‌ను ప్రశ్నించాడు.

## ఏఐ ముప్పులపై ఐరాస చీఫ్ గుటెరస్ ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

పిలుపునిచ్చారు. ఏఐ భద్రత విషయంలో ప్రపంచ దేశాల మధ్య పోటీ ఎవరికి వారే అన్నట్లుగా కాకుండా (రేస్ టు ది బాటమ్) అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఏఐ సాంకేతికత అభివృద్ధి, దాని వల్ల కలిగే నష్టాలపై మనకున్న అవగాహన కంటే చాలా వేగంగా దూసుకుపోతోందని టెక్నాలజీ రంగానికి చెందిన నిపుణులు వ్యక్తపరుస్తున్న ఆందోళనలను మనం విస్మరించలేమని అన్నారు. ఏఐ ముప్పుల నుంచి పౌరులను రక్షించే బాధ్యతను మొదట ప్రభుత్వాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రపంచ దేశాల సమన్వయం కూడా తప్పనిసరని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మీడియా సమావేశంలో ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ సహా ప్రముఖ టెక్ కంపెనీలు, ప్రభుత్వాలు ఇటీవలే చేసిన ప్రతిపాదనను ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెర్రెస్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆర్థిక అభివృద్ధి, విద్యా రంగం, ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి వాటిల్లో ఏఐకి ఉన్న అపారమైన సామర్థ్యాన్ని ఆయన ప్రశంసించారు. కానీ అదుపు తప్పిన కృత్రిమ మేధస్సు వల్ల కలిగే మానవ అస్తిత్వ ముప్పు గురించి ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే వారం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య ఉన్నత స్థాయి సమావేశం కోసం జరిగే వార్షిక సమావేశంలో ప్రపంచ నాయకులతో తాను జరిపే చర్చలలో ఏఐ ఒక ప్రధాన అంశంగా ఉంటుందని అన్నారు. ఏఐ విషయంలో చైనా, అమెరికాల మధ్య ఉన్న పోటీని పరోక్షంగా ప్రస్తావించారు ఐరాస చీఫ్ గుటెర్రెస్. భౌగోళిక రాజకీయ విభజన ఏఐ అభివృద్ధిలో తీవ్రమైన ప్రమాదాలను సృష్టించగలదని హెచ్చరించారు. అధునాతన ఏఐ సామర్థ్యాలు కలిగిన దేశాల మధ్య మరింత చర్చలు, సమాచార మార్పిడి, ఉమ్మడి రక్షణ చర్యలు అవసరమని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ సహకారం గతంలో కంటే ఇప్పుడు మరింత అవసరమని అభిప్రాయపడ్డారు. తన సుదీర్ఘ ప్రసంగంలో ఐరాస సహా ప్రపంచ సంస్థలను సంస్కరించాల్సిన అవసరాన్ని ఐక్యరాజ్యసమితి అధిపతి అంగీకరించారు. అలాగే శాంతిని కాపాడటం, మానవ హక్కులను పరిరక్షించడం వంటి ఐక్యరాజ్యసమితి వాగ్దానాలు మారవని నొక్కి చెప్పారు. ఇటీవలే జరిగిన ఓ కార్యక్రమంలో ఏఐ ముప్పులపై ఐరాస చీఫ్ గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ మానవాళికి ఒకవైపు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడుతున్నప్పటికీ, మరోవైపు పెను ముప్పుగా పరిణమిస్తోందని అన్నారు. ఏఐ వినియోగంలో భద్రతను పాటించేలా ప్రపంచ దేశాల నేతలు, సాంకేతిక దిగ్గజ కంపెనీలు, శాస్త్రవేత్తలు తక్షణమే కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. సరైన నియంత్రణ లేకపోతే, ఈ సాంకేతికత సుస్థిర అభివృద్ధికి బదులుగా ప్రపంచవ్యాప్తంగా అసమానతలను మరింత పెంచుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం నియంత్రణ లేని ఏఐ వినియోగం సమాజంలోని అనేక సున్నితమైన రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని వెల్లడించారు. ముఖ్యంగా చిన్నారుల భద్రత, పర్యావరణ సమతుల్యత ప్రశ్నార్థకమవుతున్నాయని చెప్పారు. ఏఐని బాధ్యతాయుతంగా ఉపయోగించాలంటే ప్రభుత్వాలు, ప్రైవేట్ కంపెనీలు, శాస్త్రవేత్తల మధ్య సమన్వయం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు.

## ఎస్ఐ అభ్యర్థులకు నవంబర్ 29న ప్రాథమిక పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

రాతపరీక్ష నిర్వహించనున్నట్లు టీఎస్ఎల్‌పీఆర్‌బీ ప్రకటనలో తెలిపిది. ఈ రాత పరీక్షలను తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల కేంద్రాల్లో నిర్వహించనున్నారు. పోలీసుశాఖలో జులై 29న హోంశాఖ పరిధిలోని పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో 7,437 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటిఫికేషన్లకు సంబంధించి సెప్టెంబర్ 16తో దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. 7,437పోస్టులకు మొత్తం 5,77,064 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది దరఖాస్తు చేసుకున్నారు. పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నవారిలో 1,46,220 మంది మహిళలు ఉ న్నారు.పోలీస్, ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) తదితర శాఖల్లో కానిస్టేబుల్ సమాన స్థాయి పోస్టుల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి గరిష్ఠ వయో పరిమితిని ప్రభుత్వం మరో మూడేళ్లు పెంచింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ బుధవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ప్రభుత్వం గతంలో వివిధ ఉత్తర్వుల ద్వారా యూనిఫాం సర్వీసుల్లో ప్రత్యక్ష నియామకాలకు గరిష్ఠ వయో పరిమితిని ఏడు సంవత్సరాల పాటు పెంచింది.

## జేఈఈ మెయిన్-2027 షెడ్యూలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

2026 అక్టోబర్ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉ ందని సమాచారం. జేఈఈ మెయిన్‌తో పాటు మరికొన్ని కీలక పరీక్షల తేదీలను కూడా ఎన్‌టీఏ వెల్లడించింది. దీని ప్రకారం, యూజీసీ నెట్ పరీక్షను 2026 డిసెంబర్ 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అలాగే, కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ - 2027 పరీక్షలను మార్చి 1 నుంచి 5, 8, 12 నుంచి 20, 24, 25 తేదీల్లో జరపనున్నట్లు తెలిపింది. పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించడం వల్ల విద్యార్థులు తమ సన్నద్ధతను మరింత ప్రణాళికాబద్ధంగా కొనసాగించేందుకు వీలవుతుంది.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు




**తిర్యాణి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** శ్రమను, కళానైపుణ్యాన్ని సమన్వయం చేస్తూ మానవ మనుగడకు అవసరమైన వివిధ వస్తువులు, పనిముట్లను రూపొందించి నాగరికత అభివృద్ధికి యుగయుగాలుగా విశేషంగా దోహదపడిన విశ్వబ్రాహ్మణుల ఆరాధ్యదైవం విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను గురువారం తిర్యాణి మండల కేంద్రంలో పెర్కపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతి చంద్రమౌళి చారి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు బ్రహ్మదేవుని కుమారుడిగా, దేవతల దివ్య శిల్పిగా పురాణాల్లో ప్రసిద్ధి చెందారని తెలిపారు. స్వర్గలోకం, పుష్పక విమానం, ద్వారకా నగరం, యమపురి, కుబేరపురి తదితర నిర్మాణాలను విశ్వకర్మ భగవానుడు రూపొందించినట్లు పురాణాలు పేర్కొంటున్నాయని తెలిపారు. సత్యయుగంలోని స్వర్గలోకం, త్రేతాయుగంలోని లంక, ద్వాపరయుగంలోని ద్వారక వంటి అద్భుత నిర్మాణాలతో పాటు వివిధ రకాల స్వర్ణాభరణాలు, పనిముట్లను సృష్టించిన రూపశిల్పిగా విశ్వకర్మ భగవానుడు కీర్తించబడ్డారని పేర్కొన్నారు. సమస్త హస్తకళలు, వృత్తులకు ఆదిదేవుడిగా ఆయనను ఆరాధిస్తున్నామని తెలిపారు.

విశ్వబ్రాహ్మణుల సంప్రదాయ కులవృత్తులను పరిరక్షిస్తూ, వాటిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల జీవనోపాధి మెరుగుపడేలా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో వృత్తిదారులకు అవసరమైన సహాయాన్ని అందించి, కులవృత్తుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బైరోజు రాజశేఖర్ చారి, కనుకుల సురేష్ చారి, పొలాస రమేష్ చారి, కొత్తపల్లి రమేష్ చారి, దుమ్మటి సంతోష్ చారి, తర్మని అశోక్ చారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.


## శ్రీరాంపూర్ ఓసీపీ నూతన రక్షణ అధికారికి ఏఐటీయూసీ అభినందనలు




**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఓసీపీ ప్రాజెక్టుకు నూతన రక్షణ అధికారిగా (సేఫ్టీ ఆఫీసర్) నియమితులైన వెంకటయ్యను గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, వెంకటయ్య రానున్న రోజుల్లో మరెన్నో ప్రమోషన్లు పొందుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి సేవలందిస్తూ అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీరాంపూర్ ఓసీపీలో రక్షణకు సంబంధించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ "రక్షణతో కూడిన ఉత్పత్తి--ఉత్పాదకత" లక్ష్యంతో ముందుకు సాగాలని కోరారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రమాదాల నివారణకు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం జీఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, పిట్ సెక్రటరీ మోతె లచ్చన్న, పిట్ అసిస్టెంట్ సెక్రటరీ నల్లపు సత్తయ్య, నాయకులు దుర్గా రెడ్డి, శాస్త్రి, మైన్స్ కమిటీ సభ్యులు సరోజ, నర్సింగం, పిట్ సభ్యులు కట్ల రమేష్, సీహెచ్. సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వినీషా, తేజ, చెన్నారెడ్డి, ఫోర్మన్ జానకిరామ్, ఆఫీస్ స్టాఫ్ వెంకటస్వామి, సునీల్, సత్యనారాయణ, సంజయ్, శ్రీనివాస్, రామ్మోహన్, స్వప్న తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవాలి

- టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి
- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ



**మంచిర్యాల, 17, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవాలని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆకాక్షించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంచిర్యాల టీఎన్జీవో భవన్‌లో గురువారం జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ గడియారం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ముందుకు సాగాలన్నారు .ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, కే.శ్రీనివాస్, టి.తిరుపతి, జె.రామ్ కుమార్, ఎన్.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, రోశయ్య, మంచిర్యాల యూనిట్ ఉపాధ్యక్షులు ప్రకాష్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం - అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించిన ప్రభుత్వ విప్
- ఉద్యానవన పంటల అభివృద్ధికి కృషి చేసిన అధికారులకు ప్రశంసా పత్రాలు - లబ్ధిదారుడికి ఎలక్ట్రిక్ ట్రాలీ ఆటో అందజేత
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు








**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిళ పాల్గొన్నారు.

ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గేయం, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను విప్ వివరించారు. ఉద్యానవన పంటల అభివృద్ధికి కృషి చేసిన మండల వ్యవసాయ అధికారులను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అనంతరం మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారు పుట్ట సుమన్‌కు మంజూరైన ఎలక్ట్రిక్ ట్రాలీ ఆటోను ప్రభుత్వ విప్ వేముల వీరేశం, కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులు కలిసి అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్వో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు.. భవిష్యత్తే ముద్దు

- ప్రభుత్వ పాఠశాలలు భవిష్యత్తుకు బాటశాలలు
- క్రమశిక్షణతో చదవాలి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- చదువుతో సమాజంలో గుర్తింపు
- మాదక ద్రవ్యాలతో మానవాళికి పెనుముప్పు
- బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కే. సందీప్





**నేరడిగొండ, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** మత్తు పదార్థాలకు దూరమైతేనే భవిష్యత్తుకు బాటలు అని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కె సందీప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులో భాగంగా మండలంలోని తేజాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులకు హక్కులు బాధ్యతలు గూర్చి వివరించారు. చిన్నతనం నుంచే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే న్యాయవ్యవస్థ పైన నమ్మకం కలిగి ఉండడంతో పాటుగా 18 సంవత్సరాల కంటే ముందు వాహనాల డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. ముఖ్యంగా రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల గూర్చి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు తెలిపారు. ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మణిలతా ఉపాధ్యాయ సిబ్బంది న్యాయవాదులు దమ్మ పాల్, కే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ కృషి





దుర్గా నగర్ తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సారంగాపూర్, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి :** గిరిజనుల అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని బీఆర్ఎస్ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొరిపల్లి రామ్‌కిషన్ రెడ్డి అన్నారు. మహావీర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుర్గా నగర్ తండాలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2022లో జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా ఎస్టీ రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన విషయం తెలిసిందేనని అదేవిధంగా గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ, తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో స్థానిక పరిపాలనకు అవకాశం కల్పించారని నాయకులు పేర్కొన్నారు. తండాల అభివృద్ధి అక్కడి ప్రజల భాగస్వామ్యంతోనే మరింత మెరుగ్గా జరుగుతుందనే ఉద్దేశంతో వాటిని గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని వారు అన్నారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ సారంగాపూర్ మండల కన్వీనర్ దేవిశంకర్, మహేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, జీవన్ రావు, దత్తురాం, పవర్ రాజు, లక్ష్మీనారాయణ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్, బోసాని భోజన్న, గడ్డల చిన్నయ్య, మోతేవారి లక్ష్మణ్, చాట్ల చిన్నయ్య, బుర్రి రాజు, ధనుంజయ్, శ్రీధర్, ప్రహ్లాద్, గజేందర్, హాలో జాన్, మాజీ సర్పంచ్ పోశెట్టి, గణేష్, రంగారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా

# ప్రజాపాలన కొనసాగుతున్నది

- మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు
- మంచిర్యాల నియోజకవర్గంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**మంచిర్యాల, 17, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతోందన్నదని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు తెలిపారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆదేశాల మేరకు మంచిర్యాల నియోజకవర్గంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం వద్ద మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రజాపాలన లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఓబీసీ చైర్మన్ వొడ్డే రాజమౌళి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపిద్దాం

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా
చెన్నూర్ కాంగ్రెస్ నాయకుల పిలుపు



**మంచిర్యాల, 17, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** ఎందరో మహనీయుల త్యాగఫలితం, ఎన్నో పోరాటాల స్ఫూర్తితో రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో తెలంగాణ విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17న నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమాన్ని కాపాడుతూ ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకతతో, సమానత్వంతో కూడిన ప్రజా పాలనను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్ తివారి, చెన్నూర్ పట్టణ కన్వీనర్ లింగంపల్లి మహేష్, కౌన్సిలర్లు అంబటి శంకర్, పెండ్యాల సాగర్, చెన్నూరి స్వప్న రాజేష్, సుద్దనపల్లి సునీత సుశీల్, సుంకరి శిరీష సంతోష్, కొమ్మర విజయలక్ష్మి బ్రహ్మయ్య పాల్గొన్నారు. అలాగే కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాహిర్, ఎండి ఖాజా బేగం ఖలీల్, తనుగుల సరోజన రవి, చింతల శ్రీనివాస్, కొండు వెంకన్న, పాతర్ల నాగరాజు, ఎన్ ఎస్ యుఐ. చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు జంగపల్లి సంజయ్, కోమటిపల్లి రమేష్, కొంపల్లి భానేష్, ఎండి సుల్తాన్, ఎండి అన్వర్, చెన్న వెంకటేష్, తనుగుల సతీష్, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గుండేటి మధు, తగరం రాము, తుంగపిండి అనిల్, చింతల లక్ష్మణ్, బుర్ర క్రిష్ణ, పెండ్యాల శ్రీకాంత్, ఎస్‌కే అతీఫ్, ఎండి వసీం, నెవురి శేఖర్, సంతోష్, దాసరి పోచం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :** కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, బిసి, ఎస్సీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, దయానంద్, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బలరాముడి జయంతి వేడుకలు



**నేరడిగొండ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరాముడి జయంతి వేడుకలను గ్రామానికి చెందిన రైతులు, పెద్దలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బలరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి, నివాళులర్పించారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ... హిందూ పురాణాలలో శ్రీకృష్ణుడి అన్న అయిన బలరాముడు అత్యంత బలవంతుడని, ఆయనను మహావిష్ణువు అవతారాలలో ఒకటిగా, ఆదిశేషుని అవతారంగా పూజిస్తారని తెలిపారు. వ్యవసాయానికి, రైతులకు బలరాముడు ఆరాధ్య దైవమని ఆయన చరిత్రను, విశిష్టతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డోకూరు భోజన్న, వాంకిడి నారాయణరెడ్డి, వొర్స ప్రమోద్, కుంట పురుషోత్తం రెడ్డి, ఎరేకర్ గణేష్, చీకట్ల లస్మన్న,భూసా రమణయ్యలతో పాటు భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**దండేపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, నారికేళ సమర్పణ అనంతరం సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. భక్తులకు, గ్రామస్థులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వేమునూరి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు నూతన శ్రీకాంత్‌చారి, గౌరవ సలహాదారు దర్శనాల గంగారం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండి రవి, నాయకులు మోదంపురం వెంకటేష్, మేడారం లక్ష్మీకాంతం, వేమునూరి లచ్చన్న చారి, కట్ట శ్రీధర్, వేమునూరి సత్యనారాయణచారి, తుపాకుల లక్ష్మీనారాయణ, చొప్పదండి లక్ష్మీనారాయణ, మేడారం శంకర్, మేడారం కృష్ణమూర్తి, బిమోజ కరుణాచారి, వేమునూరి రవీందర్, బత్తుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- జిల్లా అధ్యక్షుడు గంగాధర్



**జన్నారం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** విశ్వ బ్రాహ్మణుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ కోరారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం రోజున మండల కేంద్రంలోని వాసవినగర్‌లో వినాయక మండపం వద్ద గురువారం మధ్యాహ్నం భగవాన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులంతా ఆర్థికంగా వెనుకబడ్డారన్నారు కావున ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి సమస్యలు సాధించుకోవడానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ బక్కయ్య, ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్, గిర్దావర్ వెంకటేశం, ఉపసర్పంచి అప్పాల జలపతి, పలువురు పుర ప్రముఖులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, పూజారి నందయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాముల వెంకటేష్, జిల్లా కార్యదర్శి రామచంద్రం, మండల కార్యదర్శి బండోజు లక్ష్మీ నరసయ్య, నాయకులు కట్ట వెంకటేష్, మన్మధ చారి రాగుల చారి, ఉప్పు శ్రీనివాస్, పూజారి నందయ్య అలియాస్ కల్వకోట నారాయణ, ఎస్.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేయాలి

## - ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

వనపర్తి, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేయాలనీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వేడుకలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్



అధ్యక్షుడు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన రోజే సెప్టెంబర్ 17 అని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జానకిరాములు, పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, శత్రురావు బుజ్జి, మండల అధ్యక్షులు కృష్ణయాదవ్, రాంరెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా ఉన్న భవనాలు,గదులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని,ఆసుపత్రి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వైద్య పరికరాలు,సిటీ స్కాన్,ల్యాబొరేటరీ తదితరాలను పరిశీలించారు.సిటీ స్కాన్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని,ఇన్‌పేషెంట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రోగుల రద్దీని నియంత్రించేందుకు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,టోకెన్ నంబర్ ప్రకారం సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అవసరమైన చోట అదనపు కుర్చీలు,బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆసుపత్రి ప్రాంగణంలోని సిబ్బంది క్వార్టర్స్‌లో ఖాళీగా ఉన్న గదులు, భవనాలను



పరిశీలించి,అవసరమైన ప్రాథమిక మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు.భవనాల స్థిరత్వాన్ని ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.పిల్లలకు అందించే వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు అందుబాటులో ఉన్న గదులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.అవసరమైన మేరకు ఆక్యుపేషనల్ థెరపీ,స్పీచ్ థెరపీ,బిహేవియరల్ థెరపీ,పిల్లల ఆట స్థలం వంటి సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆసుపత్రి ప్రధాన ప్రవేశ మార్గాన్ని రోగులు,అంబులెన్స్‌లు,ఇతర వాహనాల రాకపోకలకు అనుకూలంగా ఉండేలా పునఃపరిశీలించాలని ఆదేశించారు.వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి,అవసరమైన చోట ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని సూచించారు.ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పెయింటింగ్, వైట్‌వాషింగ్,శానిటేషన్,ఇతర సుందరీకరణ పనులు చేపట్టాలని తెలిపారు.ముఖ్యంగా పిల్లలను ఆకట్టుకునేలా గోడలపై ఆరోగ్య అవగాహన చిత్రాలను వేయించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.ఆసుపత్రి అభివృద్ధి పనులకు రూ.50 లక్షల నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించడం సరికాదని కలెక్టర్ అన్నారు.కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోతే కారణాలను పరిశీలించి,నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్,పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్,ఆసుపత్రి పర్యవేక్షకులు ఝాన్సీ లక్ష్మి,ఆర్ఎంవో వెంకట దాస్,ఇతర అధికారులు,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినంతో పాటు మోదీ సేవా సంకల్ప్ దివాస్ 25 సంవత్సరల సుపరిపాలన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట్రాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. రక్తదానంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించి బిజెపి కిషన్ మోర్చా తరపున వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట్రాములు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర



మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, మౌలిక వసతులు, డిజిటల్ సేవలు, పేదల సంక్షేమం వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జనధన్ యోజన,ఉజ్వల యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా ప్రజలకు వివిధ సేవలు అందుతున్నాయని తెలిపారు. దేశంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, రైల్వేలు, డిజిటల్ కనెక్టివిటీ వంటి రంగాలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. vనరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాల దినోత్సవంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోదీ సంకల్ప యాత్ర కన్వీనర్ బలరాంరెడ్డి,కో కన్వీనర్ విమలభాయ్,రూరల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,బల్ రెడ్డి ,స్వాగత్ సత్తి,అడెం సత్యనారాయణ,ప్రభాకర్ రెడ్డి,బిజెపి మాజీ సర్పంచ్ శంకర్,గ్రామ బిజెపి నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయం

## - బాధ్యతాయుత పాలనతో అభివృద్ధి సాధన: చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి): ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అజెండాతో ప్రజలకు బాధ్యతాయుత పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్‌విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు.






తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం వనపర్తి ఐడీఓసీ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని, రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన ఈ రోజును ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందన్నారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 3.84 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, ప్రభుత్వం రూ.161.16 కోట్లు భరించిందన్నారు. రూ.500కే గ్యాస్ పథకం ద్వారా 85,383 మంది లబ్ధిదారులకు 5,12,439 సిలిండర్లు పంపిణీ చేసి రూ.15.71 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. వడ్డీలేని రుణాల కింద స్వయం సహాయక సంఘాలకు రూ.10.88 కోట్లు మంజూరు చేశామన్నారు. రైతు బీమా ద్వారా 702 మంది రైతుల కుటుంబాలకు రూ.35.10 కోట్లు, రైతు భరోసా కింద 1,82,768 మంది రైతుల ఖాతాల్లో రూ.212.32 కోట్లు జమ చేసినట్లు వివరించారు.

కర్నేతండా ఎత్తిపోతల పథకం పూర్తయి 4,235 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. లోటు వర్షపాతం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన 5,874 ఇళ్లలో 92 శాతం నిర్మాణం పూర్తయిందని, ఇప్పటి వరకు రూ.170.84 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 85,423 కుటుంబాలకు 21.60 లక్షల జీరో బిల్లులు జారీ చేశామన్నారు. చేయూత పథకం ద్వారా 70,342 మందికి నెలకు రూ.16.33 కోట్ల పెన్షన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు రూ.200 కోట్లు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.47.50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

వైద్య రంగంలో జిల్లా ఆసుపత్రి నిర్మాణానికి రూ.203.95 కోట్లు, పెబ్బేరు, ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. భూ భారతి కింద జిల్లాలో స్వీకరించిన 12,851 దరఖాస్తుల్లో 11,403 పరిష్కరించినట్లు వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 2,221 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మహిళల రక్షణకు షీ టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లా అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు యంత్రాంగం, మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీతారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్లు ఖీమ్య నాయక్, వినోద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## - గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 15 టీఎంసీలకు పెంపు

## - గద్వాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



గద్వాల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): సంక్షేమం,అభివృద్ధిని సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనను కొనసాగిస్తోందని న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి,ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు.గురువారం గద్వాల ఐడీఓసీ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావు,ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గాంధీజీ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్,ప్రొఫెసర్ జయశంకర్,తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందిస్తున్నామని తెలిపారు.

### మహిళలు,ఆరోగ్య రంగానికి ప్రాధాన్యం

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు సుమారు 3.36 కోట్ల మంది మహిళలు ప్రయాణించారని, వారికి రూ.129.03 కోట్ల మేర లబ్ధి చేకూరిందని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని చెప్పారు.జిల్లాలో ఇప్పటివరకు 18,431 మందికి వివిధ వైద్య సేవలు అందించగా,ఇందుకు రూ.53.29 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

### రైతులకు అండగా ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే జిల్లాలో 58,113 మంది రైతులకు రూ.513.99 కోట్ల పంట రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేశామని తెలిపారు.రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తున్నామని,2026–27 వానాకాలం సీజన్‌లో జిల్లాలో 1,72,417 మంది రైతుల ఖాతాల్లో రూ.263 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి,24 గంటల్లోనే నగదు చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు.యాసంగి సీజన్‌లో 75 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 7,091 మంది రైతుల నుంచి 50,725 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.121.18 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు.వ్యవసాయ శాఖ కార్యక్రమాల



అమలులో ఉత్తమ పనితీరు ర్యాంకింగ్‌లో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు.

### సంక్షేమ పథకాల అమలు

2026 ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు జిల్లాలోని 1,90,671 రేషన్ కార్డుదారుల పరిధిలో 6,76,293 మందికి మూడు నెలలకు సరిపడా 12,110 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని 337 రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు.జిల్లాలో 1,89,757 స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో 6,795 ఇళ్లకు మంజూరు లభించగా,ఇప్పటివరకు 649 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు.వీటిలో 388 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని,మరో 5,146 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు.రూ.500కే వంటగ్యాస్ పథకం ద్వారా జిల్లాలో 95,754 మందికి లబ్ధి చేకూరగా,ప్రభుత్వం రూ.19.98 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు.గృహజ్యోతి పథకం కింద 88,766 కుటుంబాలకు సంబంధించిన 21,23,571 జీరో బిల్లులకు రూ.57.08 కోట్ల సబ్సిడీ అందించినట్లు పేర్కొన్నారు.చేయూత పెన్షన్ పథకం కింద జిల్లాలో 66,548 మంది లబ్ధిదారులకు నెలకు రూ.16.23 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.కొత్త పెన్షన్ల కోసం సెప్టెంబర్ 16 వరకు జిల్లాలోని మండలాలు,మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించామని,వాటిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

### మహిళా సంఘాలకు రుణాలు

జిల్లాలోని 311 గ్రామ సంఘాల పరిధిలో 8,015 స్వయం సహాయక సంఘాల్లో 85,633 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని తెలిపారు.2026–27 ఆర్థిక సంవత్సరంలో 7,222 స్వయం సహాయక సంఘాలకు రూ.212.65 కోట్ల బ్యాంకు రుణ లింకేజీ లక్ష్యంగా పెట్టుకోగా,ఇప్పటివరకు 868 సంఘాలకు రూ.92.88 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 827 మంది లబ్ధిదారులకు రూ.1.65 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో జిల్లాకు రూ.4.68 కోట్ల వ్యయంతో 13 బస్సులు కేటాయించినట్లు తెలిపారు.

### గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 15 టీఎంసీలకు

జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని జితేందర్ రెడ్డి తెలిపారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.19 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.అవసరమైన భూసేకరణకు ప్రభుత్వం రూ.165 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.3 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచుతూ రూ.1,781 కోట్లతో ప్రాజెక్టు రీ-డిజైన్‌కు కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా హామ్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.339.39 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.గద్వాల మెడికల్ కళాశాల అకాడమిక్ బ్లాక్, వసతిగృహాల నిర్మాణానికి రూ.128 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు చెప్పారు.నర్సింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.34.20 కోట్లు,క్రిటికల్ కేర్ యూనిట్‌కు రూ.23.75 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.వీటిని త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.గద్వాలలో నూతన ఆర్డీఓ కార్యాలయ భవనంతో పాటు రెండు నియోజకవర్గాల్లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు,కేటీదొడ్డి,ఉండవెల్లి, రాజోలి మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

### విద్య,ప్రజావాణిపై దృష్టి

ఎస్ఐఆర్‌లో భాగంగా మ్యాపింగ్ కాని,అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి,హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో అక్షరాస్యతను పెంచేందుకు ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.పాఠశాలలు ప్రారంభానికి ముందే ప్రభుత్వ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు ఎర్రవల్లిలో 'జ్ఞానదీప్తి' కార్యక్రమం ద్వారా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో అదనంగా 120 మంది విద్యా వాలంటీర్లను నియమించినట్లు పేర్కొన్నారు.జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో పాటు రెండు నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మంజూరయ్యాయని,వాటి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా,రెవెన్యూ డివిజన్,మండల స్థాయిల్లో ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరిస్తున్నామని చెప్పారు.సంక్షేమం,అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ నడిగడ్డ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,తెలంగాణ రైజింగ్–2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని జితేందర్ రెడ్డి తెలిపారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతరం వివిధ విద్యాసంస్థలకు చెందిన చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ముఖ్య అతిథులు అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావు,రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత,వాల్మీకి బోయ



కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప,అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు,అదనపు ఎస్పీ శంకర్,ఆర్డీఓ శ్రీనివాసరావు,గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి,కలెక్టరేట్ ఏవో మంజుల, ప్రజాప్రతినిధులు,అధికారులు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# విమోచన కాదు.. విలీన దినోత్సవం

## - కాంగ్రెస్‌పై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ధ్వజం

వనపర్తి, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి): సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా కాకుండా విలీన దినోత్సవంగా జరుపుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా పార్టీ



కార్యాలయంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి నిజాం సంస్థానం 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో విలీనమైందని, జాతీయ సమైక్యత, సమగ్రత కోసం జరిగిన ఈ చారిత్రక పరిణామాన్ని విలీన దినోత్సవంగా జరుపుకోవాలని పునరుద్ఘాటించారు. ప్రజల హక్కులు, ప్రజాస్వామ్యం, సమైక్యత కోసం నాటి సాయుధ పోరాటంలో ఎందరో అమరులయ్యారని తెలిపారు.

అందుకే బీఆర్ఎస్ సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యత దినోత్సవంగా భావిస్తోందన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చరిత్రలో శాశ్వత శత్రువుగా నిలిచిపోయిందని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ఆ పార్టీ తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసిందని ఆరోపించారు.

ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలు, సాగునీటి కొరత, యూరియా కొరత, సంక్షేమ పథకాల అమలులో లోటుపాట్లతో రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్‌గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, వనం రాములు, దిలీప్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, వెంకటస్వామి, శివరామ్‌రెడ్డి, ఉంగ్లం తిరుమల్, చంద్రశేఖర్‌నాయక్, జాత్రు నాయక్, దేవర్ల నరసింహ, కౌన్సిలర్లు భారతి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మురళీసాగర్, స్వాతి హరిబాబు, శిరీష, రమేష్‌గౌడ్, పలుస శంకర్‌గౌడ్, గులాం ఖాదర్‌ఖాన్, జోహెబ్‌హుస్సేన్, చిట్యాల రాము, మంద రాము, మహిళా నాయకురాళ్లు నాగమ్మ, కవితానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి): నిజాం పాలనకు,రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం, ప్రజలు వీరోచితంగా పోరాడి రాచరిక పాలన నుంచి స్వేచ్ఛను సాధించిన ఈరోజు సెప్టెంబర్ 17ను ప్రతి సంవత్సరం విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొని ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకోవాలని జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో జనసేనపార్టీ జిల్లా నాయకులు కోస్గి విష్ణువర్ధన్ రెడ్డి గుడిసె నరసింహ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ జిల్లా నాయకులతో కలిసి మక్తల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా నాయకులతో పాటు కార్యకర్తలతో కలిసి ఆయన తెలంగాణ గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ నిజాం పాలనకు,రజాకార్ల



అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం, ప్రజలు వీరోచితంగా పోరాడి రాచరిక పాలన నుంచి స్వేచ్ఛను సాధించిన ఈరోజు సెప్టెంబర్ 17ను ప్రతి సంవత్సరం ఎవరు చెప్పినా చెప్పకపోయినా తెలంగాణ బిడ్డలుగా మన బాధ్యతను మరవకుండా విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొని ఆనాడు తెలంగాణ ప్రాంతం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని ఆయన అన్నారు. తెలంగాణ విలీన ప్రక్రియ, అప్పటి రజాకార్ల అరాచకాలు, నిజాం పాలనలో జరిగిన సంఘటనలను ఆయన ప్రస్తావించారు. అలాగే భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక పరిణామాలను ఆయన వివరించారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ప్రజలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనా పార్టి వీరమహిళలు జనసైనికులు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ నర్సయ్యకు కాంగ్రెస్ నాయకుల అశ్రు నివాళి

- ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
- పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల అధ్యక్షుడు అనిల్ కుమార్



**దేవరుప్పుల సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):** మండలంలోని చౌదూరు గ్రామానికి చెందిన దేవరుప్పుల మండల మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనుముల నర్సయ్య మృతి పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్..నర్సయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నర్సయ్య మొదటినుంచీ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని,మాజీ ఎంపీపీగా మండలంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఆయన అందించిన మార్గనిర్దేశం మరువలేనిదని,ఆయన మరణం దేవరుప్పుల మండల కాంగ్రెస్‌కు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ధర్మారెడ్డి, సురేష్ బాబు, ఎస్సీ విభాగం అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇనుముల బిక్షపతి, గోపు సుధాకర్ రెడ్డి, గుగులోతు రాజేందర్, రాజయ్య, అంజయ్య, రమణాచారి, వార్డు సభ్యులు ఎడెల్లి శ్రీను, ఇనుముల ప్రకాష్,సురేష్, అఖిల్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## నిరంకుశ పాలనపై పోరాట స్ఫూర్తి

- పెద్దమదూరులో ఘనంగా విమోచన దినోత్సవం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ గిరిబాబు



**దేవరుప్పుల, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):** నిజాం నిరంకుశ పాలనపై సాగిన వీరోచిత పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం పెద్దమదూరులో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పానుగంటి గిరిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం బానిస సంకెళ్లు తెంచుకుని తెలంగాణ సమాజం స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 17 అని ఉద్ఘాటించారు. ప్రాణాలకు తెగించి పోరాడిన ఆనాటి యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధిక, ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్,వార్డు సభ్యులు నాయకపు రచన శేఖర్ గౌడ్, గోడిశాల వరలక్ష్మి, మామిడ్ల యాదగిరి, జోగు శ్రీశైలం, కర్రె మల్లేష్, వర్రె సోమయ్య, జ్యోతి రానా, పానుగంటి ప్రశాంత్, ప్రశాంతి తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం






**పరకాల, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ నేతృత్వంలో శక్తిస్థల్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరధామంలో అమరవీరులకు పుష్పాంజలి ఘటించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు, రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, కౌన్సిలర్లు కుక్కల విజయ్‌కుమార్, బెజ్జంకి పూర్ణచారి, ఆకుల లావణ్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, ఎమ్మెల్యే,మాట్లాడుతూ అప్పటి కేంద్ర ప్రభుత్వం, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన సైనిక చర్య అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. ఈ చారిత్రక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబీ వంశీ,అన్ని వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజా పాలన దినోత్సవం

డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ









**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 17, (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ డీసీసీ భవన్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కుడా కార్యాలయంలో గుండు సుధారాణి, అదేవిధంగా పరకాల పట్టణంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఎగరవేశారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం







### జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

**హన్మకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అదాలత్ సర్కిల్ లోని అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయగీతంతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

అనంతరం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం, రాష్ట్ర, జిల్లా ప్రగతి సంబంధిత వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందేశమిచ్చారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి, కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, డీఆర్వో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విముక్తి కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందాం

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** ప్రజా పోరాటాలతో నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పలికి తెలంగాణ విముక్తి కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్,తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన వీరుల స్ఫూర్తితో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని కొనియాడారు ఈ విలీన చరిత్రను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలన్నారు భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య మొస్తే మన తెలంగాణకు మాత్రం 13 నెలల తర్వాత అంటే 1948 సెప్టెంబర్ 17న స్వేచ్ఛ వచ్చిందన్నారు నాటి భారత దేశ హోం మంత్రి కాంగ్రెస్ అగ్రనేత సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న ఉక్కు నిర్ణయం నడిపించిన ఆపరేషన్ పోలో వల్లే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని కాబట్టి తెలంగాణను భారతదేశంలో భాగం చేసిన ఘనత ఆ చరిత్ర ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు కానీ ఈ రోజు కొందరు ఈ చారిత్రక ఘట్టాన్ని కేవలం ఓట్ల కోసం రాజకీయం కోసం వాడుకుంటూ మతాల మధ్య చిచ్చులు పెట్టాలని చూస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ విద్వేష రాజకీయాలకు తావివ్వదు అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజును నిజాం అణచివేత ముగిసి ప్రజల చేతికి అధికారం వచ్చిన రోజుగా భావిస్తూ అధికారికంగా ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని అన్నారు గత పదేళ్లలో తెలంగాణలో మరో రకమైన నిరంకుశ పాలన సాగింది కానీ ఇవాళ ఇందిరమ్మ రాజ్యం వచ్చింది ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు నాడు నిజాంకు వ్యతిరేకంగా రజాకార్ల క్రూరత్వానికి ఎదురొడ్డి పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ నివాళులు అర్పిస్తున్నానని అన్నారు..

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా,మున్సిపల్ ఏఈ చంద్రమౌళి,కౌన్సిలర్లు మాదాసి రవి, పున్నం నరసింహారెడ్డి,ఏపూరి శ్రీనివాస్ రెడ్డి,వేముల సంధ్య సాంబయ్య గౌడ్, శివరాత్రి స్వామి,మండల శ్రీదేవి శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం..

- మోదీ జన్మదిన వేడుకలు - పర్వతగిరిలో బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు.. పేదలకు పండ్ల పంపిణీ





**పర్వతగిరి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :**

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పర్వతగిరి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు హార్కవత్ వినోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూడికల శ్రీధర్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం ఎంతోమంది వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్, జాటోత్ రవి నాయక్, మండల ఉపాధ్యక్షుడు తౌర్రి లక్ష్మణ్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి సుధాకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ముంజాల రాజ్‌కుమార్, ఐటీ సెల్ ఇన్‌చార్జి పెండ్యాల వంశీకృష్ణ, పర్వతగిరి బీజేవైఎం అధ్యక్షుడు గొల్లపల్లి సంతోష్, సీనియర్ నాయకులు విరారపు పిచ్చిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాంబయ్య, బొల్లం రాజారామ్, చీమల చంద్రయ్య, వడ్లకొండ నవీన్, పాయిలి యాకయ్య, తోట రాజు, దేవేందర్, గొర్ల రాములు, దేసు రామ్, ఇర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నెక్కొండ చెరువు అభివృద్ధికి నిధుల మంజూరుకు విజ్ఞప్తి

**నెక్కొండ, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** నెక్కొండ చెరువు వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ కలిసి విజ్ఞప్తి చేశారు. రాబోయే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి అనువుగా ఆట స్థలంలో పూర్తిస్థాయి సిసి నిర్మాణం, చెరువు మత్తడి వద్ద గైడ్ వాల్స్, మెట్లు, మత్తడి కింద సిసి ప్లాట్‌ఫామ్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో పాటు పత్తిపాక రోడ్డు ద్వారా చెరువు కట్టపైకి వెళ్లేందుకు పైపు కల్వర్టు నిర్మాణాన్ని పండుగలోపే పూర్తి చేయాలని విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బతుకమ్మ పండుగలోపే అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. చెరువు అభివృద్ధికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, సొసైటీ డైరెక్టర్ కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూసిన శ్రీనివాస్, పడాల రవి తదితరులు పాల్గొన్నారు.



## దేవరుప్పుల పీఎస్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో జాతీయ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సుజన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.అనంతరం తెలంగాణ ప్రాముఖ్యతను, ప్రజాపాలన విశిష్టతను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

పంచాయతీ కార్యాలయానికి చిత్రపటం అందించిన బీజేపీ శ్రేణులు



**దేవరుప్పుల, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పెద్దమదూరులో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం పెద్దమదూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయానికి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని సర్పంచ్ గిరిబాబు కార్యదర్శి రాధికకు బహూకరించారు.దేశాభివృద్ధి కోసం ప్రధాని మోడీ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, పెద్దగొని రాజు,కారుపోతుల అశోక్,సంగి రాజు,కారుపోతుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధి ప్రదాత కేసీఆర్

- గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ఆయనదే
- ధర్మగడ్డ తండాలో కేసీఆర్ చిత్రపటానికి ఎర్రబెల్లి పాలాభిషేకం



**దేవరుప్పుల, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):** గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషికి కృతజ్ఞతగా దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండాలో ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తండా వాసులతో కలిసి గురువారం ఘనంగా పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,146 తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, గిరిజనుల స్వయం పాలనకు చారిత్రాత్మక బాటలు వేశారని కొనియాడారు.తండాలకు ప్రత్యేక పంచాయతీలు రావడంతో “మా పాలన.. మా చేతుల్లోనే” అంటూ గిరిజనులు సగర్వంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించి ఏళ్లనాటి కష్టాలను తీర్చడంతో పాటు, నిరంతర విద్యుత్‌తో తండాల్లో వెలుగులు నింపారని ప్రశంసించారు.

గిరిజనుల అభ్యున్నతి కోసం పరితపించిన కేసీఆర్ నాయకత్వాన్ని ఎల్లప్పుడూ గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని ఉద్ఘాటించారు.అనంతరం తండాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ మాజీ ఎంపీపీ బస్వ మల్లేష్ పార్టీ సీనియర్ నాయకులు చింత రవి ఏల జిల్లా, మండల, గ్రామస్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**నర్సంపేట సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట గిరిజనులఎన్నోసంవత్సరాల,ఆరాటం,పోరాటం,ఆత్మ గౌరవం తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలు గా ఏర్పాటు చేయడం.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వయం ప్రతిపత్తిని కల్పించారని గుంటూరు పల్లి గ్రామ సర్పంచ్ బానోతు కవిత,కొనియాడారు,గిరిజనులు కేసీఆర్ కృషిని ఎల్లవేళలా గుర్తు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిన తర్వాత తండాలలో కెసిఆర్ నాయకత్వంలో చాలా అభివృద్ధి జరిగిందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మోటూరి రవి,గ్రామ పార్టీ అధ్యక్షుడు గూగులోతు శ్రీను, మాజీ ఎంపిటిసి గడ్డం కొమురయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్, చుండు, ప్రశాంత్, బాణోత్ స్వామి,కొర్ర వ్యాగ్య, బిక్కి వెంకన్న, బుర్రిసాంబయ్య, చిన్నపెల్లి పూర్ణ కుమార్, రాంపాక నాగేష్, బాణోతు అనీల్, బాణోతూ ద్వాలి, బానోతు యాకమ్మ తదితరులు ఉన్నారు.

## 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన దూపటి శేఖర్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను చాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం కుటుంబంలో ఎవరైనా ఆపదలో ఉంటే సంఘం తరఫున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూమయ్య గౌడ్, మల్ల బిక్షపతి ,కూరెళ్ళ మురళి ,సీస రాములు, సుదగాని నరసింహ, కంకటి నరేష్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల నిమర్జనంకు స్థల పరిశీలన

**- మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్**





**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని గోధుమ కుంట వద్ద గణేష్ విగ్రహాల నిమర్జనంకు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ స్థల పరిశీలన చేసి మున్సిపల్ నుండి బార్కెట్లను క్రేను మరియు లైటింగ్ ఇతర అవసరమైన వసతులను కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల నిమర్జనం జరిపేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మండల తాసిల్దార్ ఆంజనేయులు, సీఐ శంకర్ గౌడ్, ఆలేరు ఎస్హెచ్ఓ ఉదయ్ కిరణ్,

## శ్రీ దుర్గా మాత నూతన కమిటీ అధ్యక్షునిగా బొంకూరి మల్లన్న



**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మెయిన్ రోడ్ బస్టాండ్ వద్ద శ్రీదుర్గా మాత నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగింది. అధ్యక్షులు బొంకూరి మల్లన్న, కోశాదికారి అబ్బగాని సూదాకర్ గౌడ్, కమిటీ సభ్యులు మిట్టపల్లి పాండుగౌడ్,పుర్మ. శేఖర్,ఏర్ర. బాలరాజు, పార్వతి. లింగమూర్తి గౌడ్, ఇమ్రాన్,జూకంటి. శ్రీను,కొంగరి. వెంకటేష్,శ్రీరాముల కరుణాకర్, మాటూరి. నాగరాజు గౌడ్,కోలా క్రాంతి కుమార్ గౌడ్, బొమ్మెన భాస్కర్ గౌడ్, నీల మునిరాజు, మామిడాల సురేష్, నలవాల మహేష్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

## ఐద్వా మహిళ అధ్యక్షురాలుగా ఉపేంద్ర



**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండ్లగూడెం గ్రామ ఐద్వా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా చెక్కిళ్ల ఉపేంద్ర, కార్యదర్శిగా కలమ్మలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అఖిలభారత మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర, కళావతి, ఆండాలు ,సులోచన, ధనలక్ష్మి, సబిత, సంతోష, మహేశ్వరి, ఊర్వసి, జంగమ్మ సుగుణ తదితరులు ఉన్నారు.

## కాలేజీ సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలి



**తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి) :** కాలేజ్ సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... అర్వపల్లి, సీతారాంపురం, వెలుగు పల్లి గ్రామాల నుండి ఇంటర్ విద్య కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నామన్నారు. కాలేజీ సమయానికి బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో సూర్యాపేట నుండి తుంగతుర్తి కి రెండు బస్సులు రెగ్యులర్ రెగ్యులర్ గా నడిచేవని కానీ ఇటీవల ఒక బస్సు మాత్రమే సూర్యాపేట నుండి తుంగతుర్తి కి నడుపుతున్నారని దీనివల్ల అధికారులు బస్సు సమయాన్ని మార్పు చేయడంతో సరైన సమయానికి కాలేజీకి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళలో మూడు గంటలకే తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సు ఉందని ఆ తర్వాత ఆరు గంటలకు తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సు ఉండడం వల్ల కాలేజీ అనంతరం ఇంటికి వెళ్లడం ఇబ్బందిగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్వపల్లి నుండి ఉదయం 9 గంటలకు సాయంత్రం తుంగతుర్తి నుండి నాలుగు గంటలకు లేక నాలుగున్నరకు బస్సు నడిచేటట్లు చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. గతంలో మాదిరిగా బస్సులు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు పి, ఇందు, స్పందన, నిహారిక, మేఘన, స్వాతి, అంజలి, సంతోష్, భారత్, పార్థసారథి, ఇందుమతి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత ప్రచారమా..? చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే!

**- హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలి..**

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దళిత బహుజన నాయకుల డిమాండ్**



**తుంగతుర్తి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం దళిత బహుజన నాయకులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ ను కించపరిచేలా 'కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం తీసుకురావడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సందర్భంగా కొండగడుపుల నవీన్ మాట్లాడుతూ...హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇటీవలి కాలంలో ఈ పుస్తకంపై తెలంగాణలో పలుచోట్ల ఫిర్యాదులు, నిరసనలు కూడా నమోదయ్యాయన్నారు. అంబేద్కర్‌పై గత కొంతకాలంగా హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా అసత్య ప్రచారం చేయడం, ఆయనపై పుస్తకం ప్రచురించడం వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల గౌరవం ఉందని చెప్పే ప్రభుత్వాలు.. ఆయనను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలోనూ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో హమారా ప్రసాద్ ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు అప్పటి వార్తా నివేదికలు పేర్కొన్నాయన్నారు. అంబేద్కర్ లేకపోతే తాను ప్రధానమంత్రి అయ్యేవాడిని కాదని ప్రధాని నరేంద్ర మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. అంబేద్కర్ ను గౌరవించడం మాటల్లోనే కాకుండా, ఆయనపై అవమానకర ప్రచారం జరుగుతున్నప్పుడు చట్టపరమైన చర్యల ద్వారా కూడా చూపించాలని నాయకులు అన్నారు. అంబేద్కర్ దేశ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా కోట్లాది మంది ప్రజలు గౌరవిస్తున్నారని పేర్కొన్న వారు.. అలాంటి వ్యక్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు, ప్రచారాలు సామాజిక ఉద్రిక్తతలకు దారితీయకుండా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, హోంశాఖ, పోలీసు, ఇంటెలిజెన్స్ వ్యవస్థలు ఈ వ్యవహారంపై దృష్టి సారించి వాస్తవాలను పరిశీలించి, చట్టం ఉల్లంఘన జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హమారా ప్రసాద్ తో పాటు ఆయనను ప్రేరేపించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పాత్రపై కూడా సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడకమల్ల రవికుమార్, బొజ్జ సాయి కిరణ్, మరికంటి అశోక్, కొండగడుపుల ప్రశాంత్, బొంకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఓ.సి మంజూరు చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సామెల్

**- బాధిత కుటుంబానికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి**



**తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన వడ్లకొండ వెంకన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం కోసం అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ని సంప్రదించి ఆర్థిక సహాయం కోరారు. బాధితుడి పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే సామెల్ సానుకూలంగా స్పందించి, ఆయన చికిత్స కోసం రూ. 2 లక్షల విలువైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. మంజూరైన ఎల్.ఓ.సి పత్రాన్ని గురువారం హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో బాధిత కుటుంబ సభ్యులకు ఝాన్సీ రెడ్డి 6వ వార్డు సభ్యుడు గుండ్ల శేఖర్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా తమకు ఆపత్కాలంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినందుకు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సామెల్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# త్యాగాల పునాదులపై ప్రజాపాలన!

- ప్రజల హక్కులు, గౌరవం, సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం
- స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిద్దాం
- తుంగతుర్తి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన తీగల గిరిధర్ రెడ్డి, గుడిపాటి సైదులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు





**తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి) :** ఎందరో మహనీయుల త్యాగ ఫలితం... ఎన్నో పోరాటాల స్ఫూర్తి... రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది, భారత యూనియన్ లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి మండలంలో గురువారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ స్థానిక సంస్థలు గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17న జరుపుకుంటున్న "ప్రజాపాలన దినోత్సవం" సందర్భంగా మండల ప్రజలందరికీ తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు మాట్లాడుతూ... తెలంగాణ విమోచన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను నాటి చారిత్రక ఘట్టాలను స్మరించుకుంటూ దేశ సమగ్రతను సార్వభౌమాధికరణ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు తోక ముడిచాడని అన్నారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన నిజాం రాజు కబంధ హస్తాల నుండి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగిందన్నారు. స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమం కాపాడుతూ ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకతతో, సమానత్వంతో ప్రజా పాలన సంకల్పమని పేర్కొన్నారు. త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న ప్రజాపాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా ముందుకెళ్తూ తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.

## ఆలేరులో ఘనంగా గణేష్ పూజలు

**భక్తులకు అన్నప్రసాదం పంపిణీ**





**ఆలేరు, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలు భక్తులతో సందడిగా కనిపిస్తున్నాయి. స్థానిక రైల్వే స్టేషన్ ఎదురు గల్లీలో 'వీ' యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కౌన్సిలర్ యాట శివ, పాశికంటి సంపత్, సత్య న్యూస్ రిపోర్టర్ గుండు మధుసూదన్ కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలు భక్తిభావంతో సాగాయి. పూజల అనంతరం గుండు మధుసూదన్ కుటుంబం ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు, స్థానికులు క్యూలైన్లలో నిలబడి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గణపతి పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని, ఇలాంటి సేవలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఆలేరు పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గణనాథుడి ఆశీస్సులతో పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.

గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన గుండు మధుసూదన్ కుటుంబ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో 'వీ' యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనుల గుండెల్లో కేసీఆర్..

**పాలాభిషేకంతో కృతజ్ఞతలు!**

- రిజర్వేషన్ల పెంపుతో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు
- 3,146 తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చి స్వయం పాలనకు బాట
- మా తండాలో మా రాజ్యం' ఆకాంక్షను నెరవేర్చారని వెల్లడి
- తండాలకు రాజ్యాధికారం అందించిన కేసీఆర్‌కు గిరిజనుల కృతజ్ఞతలు







**తుంగతుర్తి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వయంపాలన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను గుర్తుచేసుకుంటూ గురువారం మండల పరిధిలోని సూర్య తండ, మంచ తండా, రామన్న గూడెం తండా, దేవుని గుట్ట తండా, రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా, బాపన్ బాయ్ తండా, గుడి తండా మానాపురం, ఎనెకుంట తండా,కాశి తండా, సింగారం తండా గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ... గిరిజన రిజర్వేషన్లను ఆరు శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గిరిజన యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు కలిగాయని నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా 'మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే దిశగా 3,146 తండాలు, గూడాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనులకు స్థానిక స్వయం పాలనలో భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. ఈ నిర్ణయంతో అనేక మంది గిరిజనులు సర్పంచులు, ఉప సర్పంచు లు, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులుగా రాజకీయ రంగంలోకి వచ్చారని పేర్కొన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కులు, స్వయం పాలన, అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషికి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. గిరిజనుల కోసం కీలక నిర్ణయాలు తీసుకున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు. తండాలకు స్వయంపాలన అందించిన నాయకుడనీ, గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని వారు కొనియాడారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు గిరిజనుల రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యానికి దోహద పడ్డాయని, గిరిజనుల గుండెల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, రావులపల్లి సర్పంచ్ చింతకుంట మనోజ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుడిపాటి వీరయ్య,మల్లెపాక రాములు,తెడ్డు హరిబాబు, గడ్డం సోమేష్, ఆకారపు భాస్కర్,గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్, ధర్మనాయక్, రవి నాయక్, విరోజి నాయక్, పూర్ణా నాయక్, పుణ్యా నాయక్, వీరు, బుక్య శ్రీను,గ్రామ నాయకులు మోహన్ లాల్, యాదగిరి, వెంకన్న, శ్రీను, రమేష్, ధన్సింగ్ తో పాటు మహిళలు తార, కౌసల్య, జమ్మ, సోనా, కళ్యాణి, మీరా, సోమి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ నిధులు ఏమయ్యాయి

- గ్రామపంచాయతీకి 10వేల రూపాయల చొప్పున మంజూరు
- నెలన్నర అయినా ఖాతాలో జమ కాని వైనం
- నిధులపై స్పష్టత కోరుతున్న సర్పంచులు





**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని గ్రామపంచాయతీలు ఒక్కొక్క గ్రామపంచాయతీకి 10 వేల చొప్పున మొత్తం 20 గ్రామ పంచాయతీలకు 2 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు. అయితే నిధులు మంజూరైన నెలన్నర గడిచిన గ్రామపంచాయతీ ఖాతాలో జమ కాకపోవడం పై సర్పంచుల్లో అయోమయం నెలకొంది. గ్రామాల్లో ప్రజల సమస్యల్లో తెలుసుకోవడంతోపాటు అభివృద్ధి పనులపై చర్చించేందుకు గ్రామసభలు నిర్వహిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు సకాలంలో పంచాయతీ ఖాతాలో జమ కావలసి ఉన్నప్పటికీ ఆలస్యం కావడంపై సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరైన విషయం తెలిసినప్పటికీ ఇప్పటివరకు ఖాతాలో జమ కాకపోవడంతో నిధుల విడుదల ప్రక్రియపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మంజూరైన రెండు లక్షల నిధులు ఎప్పుడు గ్రామపంచాయతీలో జమ చేస్తారు నిధులు జమ చేయడం ఆలస్యం ఎందుకు జరిగింది. అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని సర్పంచులు కోరుతున్నారు. గ్రామసభల నిర్వాణకు అవసరమైన నిధులను వెంటనే ఖాతాలో జమ చేయాలని వారు కోరుతున్నారు.

**ప్రజా పాలన డబ్బులు ఇంతవరకు రాలేదు**

**కదిరేణి గూడెం సర్పంచ్ జేట్ట లత :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభల నిర్వాణ కొరకు 10 వేల రూపాయలు మంజూరు చేసిందని తెలిసింది. ఇంతవరకు నాకు డబ్బులు రాలేదు. ప్రజా పాలన పేరుతో చేతి నుండి డబ్బులు పెట్టి ఇబ్బంది పడుతున్నాం.

**పంచాయతీ కార్యదర్శి ఖాతాలో వేశం**

**ఎంపీడీవో ఇందిరా :** ప్రజా పాలనలో భాగంగా గ్రామసభల నిర్వహణ కొరకు మొత్తం 20 గ్రామ పంచాయతీలకు గాను ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పదివేల రూపాయలు మొత్తం 2,00,000 చొప్పున మంజూరైనాయి. వాటిని గ్రామపంచాయతీ కార్యదర్శుల ఖాతాలో జమ చేయడం జరిగింది. గ్రామ సర్పంచి కి గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలని గతంలో చెప్పాము. సర్పంచులకు రాలేదని మా దృష్టికి ఎవరు తేలేదు ఎవరైనా ఉంటే ఇప్పటికైనా మాకు సమాచారం ఇవ్వాలి



## గడ్కోల్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్ర లతా శంకర్ మాట్లాడుతూ నిజాం పలుకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సాధించిన పోరాటంలో వివిధ వర్గాలు పాల్గొన్నారు అమరవీరుల ఆశయాల సాధన దిశగా రైజింగ్ తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె తెలియజేశారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, వార్డ్ నెంబర్ అరిగెల సావిత్రి, గబ్బిరావు పేట అఖిల్, తలారిహేమంత్, గుద్దేటి లక్ష్మి, బాదవత లక్ష్మి, భూక్య గంగాధర్, మాజీ సొసైటీ చైర్మన్ మామిడి రాములు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చిలుక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు

### రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు

## సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని ఎంపిక



**సిరికొండ, ప్రజా జ్యోతి** తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మినీ స్టేడియంలో ఈ నెల 18 నుండి 20 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి సబ్-జూనియర్ (అండర్-15) సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ బాలికల విభాగం పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎ. యుగేశ్వరిని ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. గత నెలలో సుద్దపల్లి గురుకుల పాఠశాలలో జరిగిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఎ. యుగేశ్వరిని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య గురువారం పాఠశాలలో అభినందించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి, ఉత్తమ ప్రతిభను చాటలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనికేత్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

## సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**మద్నూర్ 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం గుండేకల్లూర్ గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ఆవరణంలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ సావిత బాయి, ఉప సర్పంచ్ లాలయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్లు, ఉదయ్ పటేల్, షాదుల్, ప్రకాష్, పీరుగొండ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజల సమస్యలను పరిష్కరించడంలో

## విఫలమైన పాలక వర్గాలపై బలమైన పోరాటాలు నిర్మించాలి

- యూపిఐ చార్జీలు విధించడం సిగ్గుచేటు, వెంటనే ఉపసంహరించుకోవాలి
- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు
- గడ్కోల్‌లో మూడవ రోజు జరుగుతున్న రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు





**సిరికొండ, ప్రజా జ్యోతి** సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపును ఇచ్చారు. గడ్కోల్‌లో మూడవ రోజు (గురువారం నాడు )జరుగుతున్న రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో అయన మాట్లాడుతు: కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజల పట్ల తీవ్రమైన పన్నులను పెంచుతు అధికభారం వేస్తు పెట్టుబడిదారులకు లాభలు చేకూరుస్తున్నాడన్నారు. నోట్ల రద్దుతో నోట్ల రద్దుతో నల్లధనం బయటికి వస్తుందా అనే పేరుతో ప్రజల డబ్బులు అంతా బ్యాంకులకు వచ్చేలా కుట్రలు పద్దాదు అన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల పేదలు మరింత పేదలుగా సంపన్నులు మరింత సంపన్నులుగా మారి అన్నము రామచంద్రానాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆయన ఆ బాధ వ్యక్తం చేశారు. సెంట్రల్ జిఎస్టి స్టేట్ జిఎస్టి అంటూ జీఎస్టీ పేరుతో ప్రజల వద్ద పన్నులతో చావబాది మరింత అగాధములోకి నెట్టాడన్నారు. నగదురహితం అంటూ యూపీఐ నగదు రహిత లావాదేవీల పేరుతోనే ప్రజలకు అలవాటు చేసి నిసిగ్గుగా ప్రస్తుతం యుపిఎస్ లావాదేవీల చెల్లింపులు పై కూడా పన్నులు విధిస్తూ కొత్తగా నిర్ణయం తీసుకోవడం కేంద్ర ప్రభుత్వం ధ్వంధ్వ నీతికి నిదర్శనం అన్నారు. జూపే చెల్లింపులపై పన్నులు విధించడంతో చిరు వ్యాపారులు ఉద్యోగులు, మధ్యతరగతి వర్గం ప్రజానీకం, పేదలు తీవ్రంగా నష్టపోయి పేదవారిగా మారే అవకాశం ఉందన్నారు. రైతంగం ఢిల్లీ వేదికగా పోలీసు యంత్రం ద్వారా ఉక్కు పాదంతో అణిచివేశారన్నారు,. మోడీ ప్రభుత్వం ఇలాగే ప్రవర్తిస్తే ప్రజాఉద్యమలతో తగిన బుద్ధి చెప్తామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపారు అన్నారు. కేసీఆర్ చేసినట్టుగా కాంగ్రెస్ రైతులకు ఏమాత్రం చేయడం లేదు అన్నారు. భరోసా ను రైతులకు ఇవ్వడంలో మీనా వేశాలు లెక్కిస్తున్నారు. పొడుభూముల విషయం లో హక్కులు కల్పిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు సంగటితం అయి పాలక వర్గాల విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉన్నదని వారన్నారు. బలమైన పోరాటాలు వస్తేనే ప్రజల మౌలికమైన సమస్యలు పరిష్కారం అవుతాయని వారు అన్నారు. కార్యక్రమంలో మూడవ రోజు ఫస్ట్ క్లాస్ "భూగోళ చరిత్రను " సిపిఐ (యంల్ ) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, "కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక " ను జీ భార్గవ్ గారు బోధించారు. కార్యక్రమం లో సెక్రటేరియట్ సభ్యులు కెచ్చల రంగయ్య,కట్ట రమా ,వి ప్రభాకర్ ,వి కృష్ణ,చిన్న చంద్రన్న ఎం కృష్ణ,సూర్యం,హన్మేశ్,నా పద్మ,రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ ,బి రాము,జి రామయ్య,ఏఎ పుల్లయ్య, నందిరామయ్య, జిల్లా నాయకులు,ఆర్ రమేష్ బి దేవరం,నాయకులు ఆర్ దామోదర్,బి బాబన్న కిషోర్ రమేష్, రమ ,సత్తెమ్మ,పుష్ప,జమున,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

- తెలంగాణ పోరాట చరిత్రను స్మరించుకున్న గ్రామ ప్రజలు

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ చరిత్ర, ప్రజల పోరాటాలను స్మరించుకున్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం జరిగిన పోరాటాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సమాజం ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొన్న సమస్యలు, ప్రజల పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు తెలంగాణ చరిత్రను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజల ఐక్యతతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామంలో పరస్పర సహకారం, సోదరభావం, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం తెలంగాణ చరిత్రను గుర్తు చేసుకునేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన వారిని స్మరించుకుంటూ వారి సేవలను గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సిద్ధం స్వామితో పాటు పర్స మహిపాల్, చిన మహిపాల్, అశోక్, కడారి మహిపాల్, రమేష్ రెడ్డి, బాలమల్లు, ప్రశాంత్, ప్రవీణ్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.







## విమోచన స్ఫూర్తితో ముందుకు సాగాలి

- జోగిపేటలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం
- ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు.. మిఠాయిల పంపిణీ



**అందోల్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, నాటి పోరాటాల్లో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేపీ అందోల్-జోగిపేట అధ్యక్షురాలు మహేష్కర్ పావని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నైజాం, రజాకార్ల పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిన రోజును స్మరించుకుంటూ అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. నాటి రజాకార్ల పాలనలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు అనేక ఇబ్బందులు, చిత్రహింసలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. తెలంగాణ విముక్తి ప్రక్రియలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని, ఆయన సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు.



**మోదీ జన్మదిన వేడుకలు**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జోగిపేటలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలు కలగాలని, దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని మహేష్కర్ పావని ఆకాంక్షించారు. అనంతరం టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రత్నపూరి జగన్నాథం, మాజీ అందోల్ అసెంబ్లీ కన్వీనర్ ప్రభాత్, సీనియర్ నాయకుడు జోగినాథ్, అందోల్ నియోజకవర్గ కో-కన్వీనర్ మహేష్కర్ సుమన్, జోగిపేట ప్రధాన కార్యదర్శి మేదరి పాపయ్య, నవాబ్‌గారి భూమయ్య, హరీష్, ప్రభాకర్, ఆంజనేయులు, లక్ష్మణ్, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌పిలో సభ్యత్వంతో రైతులకు మేలు

**హత్నూర 17సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)** రైతు ఉత్పత్తిదారుల సంస్థ లో చేరే రైతులు భవిష్యత్తులో అనేక లాభాలు పొందే అవకాశం ఉంటుందని హత్నూర పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి అన్నారు. గురువారం నాడు మండలంలోని కొన్యాల గుండ్ల మాచునూర్ గ్రామాలలో కొనసాగుతున్న సభ్యత్వ నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ పి ఓ సభ్యత్వం కలిగి ఉన్న రైతుల పంట పొలాలలో మట్టి నమూనాలు సేకరించి వారికి తగు సలహాలు సూచనలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎరువుల పంపిణీ సమయంలో కూడా రైతులకు ప్రాధాన్యతను ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఎఫ్ పి ఓ ద్వారా చేసే వ్యాపారాలలో వచ్చే లాభాన్ని సభ్యుల ఆమోదంతో మరింత ముందుకు పోయే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీహరి, వార్డు సభ్యులు బద్రేశ్ నాయకులు వెంకటేశం అశోక్, నర్సింలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజపాలన దినోత్సవం

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అధిథి గా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా



కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్. పి పరితోష్ పంకజ్ పాల్గొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రజా పాలనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి, వారి సమస్యలను తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు, సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి,





వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన వారు వాటి ప్రయోజనాలను పొందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతకుముందు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఉచిత సహాయ పరికరాల పంపిణీప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో, గ్లోబల్ గ్రీన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, సంగారెడ్డి వారి సహకారంతో సుమారు రూ. 13.10 లక్షల విలువ గల బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లు, బ్యాటరీ ఆటోలను దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మొత్తం 21 బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్ల యూనిట్లు, ఒక బ్యాటరీ ఆటోను దివ్యాంగులకు అందజేశారు. దివ్యాంగులు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు సహాయ పరికరాల పంపిణీ దోహదపడుతుందని అధికారులు తెలిపారు.







ప్రభుత్వం, వివిధ సంస్థల సహకారంతో అర్హులైన దివ్యాంగులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలి

★ మెదక్ ఎంపీ రఘునందన్ రావు

మెదక్ (ప్రజా జ్యోతి) దివ్యాంగులు ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో జీవించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. గురువారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన దివ్యాంగుల సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.









ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు సహాయ పరికరాలు అందించడం గొప్ప కార్యక్రమమన్నారు. గత ఆరు నెలల్లో 461 మంది దివ్యాంగులను గుర్తించి, వారికి 850 సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో దివ్యాంగ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి దేశానికి పతకాలు సాధించారని పేర్కొన్నారు. దివ్యాంగులు ఎవరికీ తక్కువ కాదని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా, స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వారికి అందుబాటులో ఉండేలా అడ్డంకులు లేని, సమగ్ర, సౌకర్యవంతమైన సమాజ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్నరు కార్యక్రమాల్లో భాగంగానే ఇటువంటి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, సహాయ పరికరాల పంపిణీ ద్వారా దివ్యాంగుల చలనశీలత, వినికిడి సామర్థ్యం, దైనందిన కార్యకలాపాల్లో స్వయం ఆధారితత మెరుగుపడటంతో పాటు వారి ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# త్యాగాల స్ఫూర్తితో సమైక్యతను కాపాడుకుందాం

★ జాతీయ సమైక్యతా దినోత్సవంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి) భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్‌లోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, పార్టీ జెండాను కూడా ఎగరవేశారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజాస్వామిక వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఆనాడు తెలంగాణ సమాజం సాగించిన పోరాటం, యోధుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. సమైక్యత అంటే సరిహద్దులు కలవడం మాత్రమే కాదు.. మనసులు కలవడం అని అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, విభిన్న





సంస్కృతుల మధ్య సామరస్యం, పరస్పర గౌరవం కొనసాగినప్పుడే దేశ సమైక్యత మరింత బలపడుతుందని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చాకచక్యంతో సంస్థానాల విలీనం జరిగి దేశం ఏకీకృతమైందని వివరించారు. ఆనాటి మహనీయుల స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, కౌన్సిలర్ జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు అంకం చంద్రకళ, మెంగాని విజయలక్ష్మి భీమరి కిషోర్, మాయ మల్లేశం, మెదక్ ఉ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం. అంజగౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచ్‌లు, మెదక్ పట్టణ, మండల నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రజాపాలనకు ప్రధాన లక్ష్యం

★ రాందాస్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛ, సమానత్వం, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సత్వరమే అందేలా కృషి చేయడమే ప్రజాపాలన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల





సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతానని రోహిత్ రావు తెలిపారు.

**ప్రజలకు అందుబాటులో ఉండే పాలనే నిజమైన ప్రజాపాలన**

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపే విధంగా పాలన కొనసాగాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు తదితర రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని రోహిత్ రావు తెలిపారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం**

**కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు**

మెదక్ కలెక్టరేట్‌లోని ఐ డి ఓ సి లో నిర్వహించిన



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో పాలన అందించడమే ప్రజాపాలనకు అసలైన అర్థమన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని రోహిత్ రావు పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పాలన కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.

**దివ్యాంగులకు అండగా ప్రభుత్వం – సహాయక పరికరాల పంపిణీ**

**ఐడిఓసిలో దివ్యాంగులకు సహాయక పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

మెదక్ కలెక్టరేట్‌లోని ఐ డి ఓ సి లో దివ్యాంగులకు సహాయక



పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు హాజరై దివ్యాంగులకు సహాయక పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అవసరమైన సహకారం అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. సహాయక పరికరాలు వారి రోజువారీ జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకుని స్వావలంబన దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని రోహిత్ రావు తెలిపారు. దివ్యాంగుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, దివ్యాంగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మెదక్ లో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ ఛైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు యం గంగాధర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు

★ కుంకుమార్చనలో పాల్గొన్న మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు





గజ్వేల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి): విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, గజ్వేల్ పట్టణవాసులు, 17వ వార్డు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గజ్వేల్ ప్రజ్ఞా పూర్ మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగ్ రావు ఆకాంక్షించారు. గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి కుంకుమార్చన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, గజ్వేల్ పట్టణవాసులు, 17వ వార్డు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ప్రారంభం నుంచి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. నవరాత్రి ఉత్సవాలను ఇదే భక్తిభావంతో నిమజ్జనం వరకు కొనసాగించాలని ఆమె సూచించారు. గణపతి నిమజ్జనం సందర్భంగా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసు, విద్యుత్ శాఖ అధికారులు సూచించే నిబంధనలు, భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటిస్తూ వారికి సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలు శాంతియుతంగా, మంగళప్రదంగా ముగియాలని ఆకాంక్షించారు. అనంతరం వైస్‌చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగ్ రావును శ్రీ చైతన్య యూత్ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేయడంతో ఉత్సవ ప్రాంగణం భక్తిమయంగా మారింది. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మఠం సందీప్, దామోదర్ రెడ్డి, ఐల వేణు, కీల కుమార్, శివశంకర్, సతీష్, సంజయ్‌తో పాటు శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభమైన రోడ్డు వెడల్పు

★ హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) దుబ్బాకలో ఉన్న అన్ని కుల సంఘాల తీర్మానం మేరకు బొడ్రాయి వద్ద రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని కుల సంఘాలు తీర్మానం చేసిన సంగతి అందరికీ తెలిసిందే, అందులో భాగంగా గురువారం ఉదయం బొడ్రాయి నుండి కుడివైపు 20 ఫీట్లు ఎడమవైపు 20 ఫీట్లు కార్యక్రమానికి నేడు కుల సంఘాల ఆధ్వర్యంలో వెడల్పు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి జెసిబి తో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.... దుబ్బాక అభివృద్ధికి ముస్లిం సోదరులు మరియు దుబ్బాక ఆయా కుల సంఘాల నాయకులు ఏకధాటిపైకి వచ్చి దుబ్బాక అభివృద్ధికి తోడ్పడడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. గణేష్ నిమజ్జనం తర్వాత దుబ్బాక బొడ్రాయి నుండి ప్రధాన రోడ్డు వరకు వీలైనంత త్వరలో రోడ్డు




వెడల్పుకు త్వరలోనే కుల సంఘాల ఆధ్వర్యంలో వెడల్పు చేసే కార్యక్రమా న్ని చేపడతామన్నారు. దుబ్బాక అభివృద్ధికి పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు రావడం పట్ల దుబ్బాక ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూస్తున్న కళ నేడు నిజం కాబోతున్న సందర్భంగా ప్రజల్లో సంతోషం కలిగిందన్నారు.

# విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

★ విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి వివేక్ వెంకటస్వామి

★ విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి ★ ఏటీసీలలో కోర్సులు, రాజీవ్ యువ వికాసంలో అవకాశాలు

మెదక్ (ప్రజాజ్యోతి) విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని కార్మిక, గనుల భూగర్భ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విశ్వకర్మల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం కోసం విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ





జయంతి ఉత్సవాల్లో మంత్రి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద నిర్వహించిన భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ:సాంకేతిక అభివృద్ధి: విశ్వకర్మలు ఆధునిక నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. శిక్షణ ఉ అవకాశాలు: ఐటీఐ/ఏటీసీలలో విశ్వకర్మల కోసం ప్రత్యేక కోర్సులు ప్రారంభించేలా సిఫారసు చేస్తామని, రాజీవ్ యువ వికాసంలో విశ్వకర్మలకు తగిన అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ మించె నగేష్, ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ ఛైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్, వైస్ ఛైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ శివరామకృష్ణ, కాళికాదేవి ఆలయ ప్రధాన అర్చకులు శివరామాచార్యులు, గంగా భవాని ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ చారి, ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ చారి, పంచాయతీ రాజ్ ఎస్ఈ నరింలు తదితరులు పాల్గొన్నారు.







## పరిగి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం





**పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పరిగి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజల త్యాగాలు, పోరాటాల ఫలిత మని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సమాన త్వం, పారదర్శక పాలన లక్ష్యాలుగా ముం దుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి హాజరయ్యారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి, యువతకు మంచి అవకాశాలు కల్పించడమే ప్రజాపాలన ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం

**- సర్పంచ్ నీరటి లక్ష్మి శ్రీనివాస్**

**- నాగారంలో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవం**




**ధారూర్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక సందర్భంగా గురువారం మండలం పరిధిలోని నాగారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ విలీన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "భూమి కోసం... భుక్తి కోసం... వెట్టి చాకిరీ విముక్తి కోసం..." నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన వీరోచిత పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుమారు నాలుగు వేల మంది ప్రాణత్యాగం చేశారని, భూమి, జీవన హక్కులు, సామాజిక విముక్తి కోసం పోరాడిన యోధుల త్యాగాలు తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. ఆ మహోన్నత పోరాటానికి నాయకత్వం వహించిన యోధులకు, అమరులైన వీరులందరికీ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కృష్ణ, గ్రామ పెద్దలు శనగారి వీరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు టేకు కవిత మహేష్, అఫ్రోజ్, బాబన్ మియా, అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఆశా వర్కర్లు నసీమా, అమ్మాయి, కరోబార్ నందు, కుద్రత్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిలీ ప్రింటర్‌తో ఏపీ విద్యార్థినికి జేమ్స్ డైసన్ అవార్డు




**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా చింతలపూడికి చెందిన లింగంపల్లి హిమజ రూపొందించిన వాయిస్-ఎనేబుల్డ్ బ్రెయిలీ ప్రింటర్ 'రుధ్ర'కు జేమ్స్ డైసన్ అవార్డు-2026 భారత జాతీయ విజేతగా గుర్తింపు లభించింది. శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్‌కు చెందిన హిమజకు సుమారు రూ.6 లక్షల నగదు బహుమతి అందనుంది. 'వయబిలిటీ ఎక్స్'తో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, అహ్మదాబాద్‌కు చెందిన అన్వికా శెట్టి ఫస్ట్ రన్నరప్‌గా, 'ట్రైక్ 2'తో అన్నా యూనివర్సిటీకి చెందిన షకీల్ అక్తర్ ఎస్ రెండో రన్నరప్‌గా నిలిచారు. ఈ మూడు ఆవిష్కరణలు జేమ్స్ డైసన్ అవార్డు అంతర్జాతీయ రౌండ్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాయి. తుది విజేతలను సర్ జేమ్స్ డైసన్ ఎంపిక చేయనున్నారు.

## తలకొండపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**తలకొండపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు,తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ జాతీయ జెండాను గురువారం ఆవిష్కరించారు.అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి తెలంగాణ కోసం పోరాడిన మహనీయులను,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.వారి స్ఫూర్తితో గ్రామ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,కార్యదర్శి సత్యం,వార్డు సభ్యులు పోతుగంటి కుమార్,పద్మ కిశోర్,ఈటమోని వెంకటేష్,ఎరుకలి యాదయ్య,పద్మ విఠల్,నాయిని దేవేందర్,దుగ్గాపురం రవి మరియు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### డా. విశారదన్ మహారాజ్‌కు పాలాభిషేకంతో

# కృతజ్ఞతలు తెలిపిన కాళ్లపూర్ రైతులు

**భూసేకరణ పోరాట విజయానికి ఉద్యమ స్ఫూర్తే కారణమని గ్రామస్తుల హర్షం**



**పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని కాళ్లపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణ అంశంలో గ్రామస్తుల పోరాటానికి మద్దతుగా నిలిచిన బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ డా. విశారదన్ మహారాజ్‌కు కాళ్లపూర్ గ్రామ రైతులు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞ తలు తెలిపారు. కాళ్లపూర్ గ్రామానికి చెందిన 160 ఎకరాల పట్టా భూములను ప్రభుత్వం సేకరించకుండా, అసైన్డ్ భూములకు ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాల్లో భూములు కేటాయించే అంశంపై ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన నేపథ్యంలో గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, డా. విశారదన్ మహారాజ్ అందించిన ఉద్యమ స్ఫూర్తి, మార్గదర్శకత్వంతోనే తమ పోరాటం ఫలించిందని అన్నారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషిని కొనియాడుతూ పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కో-కన్వీనర్ ఆమేర్ ఖురేషి, మల్లికార్జున్, వెంకటేష్, రాజు, శివ, బాలు, మల్లేష్ మహారాజ్, గ్రామ ఉపసర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ వృత్తుల పరిరక్షణకు ప్రాధాన్యం

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి







**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** విశ్వకర్మ సమాజం దేశ నిర్మాణంలో, కళలు, శిల్పకళ, సంప్రదాయ వృత్తుల అభివృద్ధిలో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విరాట్ విశ్వకర్మ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారితో కలిసి విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ వృత్తిదారుల సంక్షేమం, వారి నైపుణ్యాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన వారికి విస్తృతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంప్రదాయ వృత్తులను పరిరక్షించడంతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సుధీర్, డీఆర్వో స్వర్ణలత, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి జయపాల్ రెడ్డి, ఎస్టీ సంక్షేమ అధికారి జనార్దన్, డీపీఓ జయసుధ, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరుల త్యాగాలను స్మరించుకుందాం చరిత్రను గౌరవిద్దాం



**కాప్రా జవహర్ నగర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ చంద్రపురి కాలనీ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో వీరభద్ర కాలనీలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత, నిజాం పాలన రజాకార్ల అరాచకాలను ఎదుర్కొని ప్రజల స్వేచ్ఛ కోసం ఎంతోమంది పోరాటం చేసి తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు అని అన్నారు.

హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి జరిగిన చారిత్రాత్మక పోరాటాన్ని స్మరించుకుంటూ, విమోచన పోరాటంలో అమరులైన వీరులకు గౌరవం అర్పించాలి అని చరిత్రను వాస్తవాలతో భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని జోగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కుర్ర పుణ్యరాజు, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, రాష్ట్ర నాయకురాలు ముత్యం సుజాత, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి రెడ్డి శెట్టి మాధవి, ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, మహేష్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీరెడ్డి, రాజేశ్వరి, భవాని, సందీప్ ముదిరాజ్, నవీన్ కురుమ, మహేందర్, మూర్తి, శివశంకర్, మల్లికార్జున్ గౌడ్, రాజేశ్వర్ పటేల్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

### సీఎంసీ ప్రధాన కార్యాలయంలో

# ప్రజా పాలన దినోత్సవం నిర్వహణ

**సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని గర్వం,గౌరవ భావాలతో నిర్వహించారు.సీఎంసీ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధిపతులు,సీనియర్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ చారిత్రక ప్రస్థానంలో ప్రజల కోసం పోరాడిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాసేవ,సమానత్వం,ఐక్యత, ప్రజల భాగస్వామ్యం వంటి విలువలను గుర్తుచేసుకున్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రజల పోరాటం,త్యాగాలు, స్వేచ్ఛ కోసం వారి ఆకాంక్షలను గుర్తుచేసే చారిత్రక రోజు.ఈ రోజు గతాన్ని స్మరించుకోవడానికే పరిమితం కాకుండా,వారి త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగుతూ ప్రజా సంక్షేమం, సమానత్వం, ఐక్యత, బాధ్యతాయుతమైన పాలన కోసం కృషి చేయాలని స్ఫూర్తినిస్తుంది. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం, జవాబుదారీతనం, పారదర్శకత, ప్రజల అవసరాలకు స్పందించే పరిపాలన ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం, వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సేవలను మరింత సమర్థవంతంగా అందించడం ప్రభుత్వ సంస్థల బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సీఎంసీ అధికారులు, సిబ్బంది ప్రజాసేవా విలువలను పాటిస్తూ, ప్రజా సంక్షేమం, మెరుగైన పౌర సేవలు,సైబరాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలనే నిబద్ధతను పునరుద్ఘాటించారు.

### రూ. 1.60 కోట్లతో

# బోయిన్‌పల్లి మార్కెట్‌లో నూతన షాపింగ్ కాంప్లెక్స్

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎంపీ ఈటల రాజేందర్**





**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధిలో భాగంగా రూ. 1 కోటి 60 లక్షల నిధులతో నిర్మించనున్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్కెట్‌లో వ్యాపారులు, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు స్థానిక వ్యాపారులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కార్యదర్శి వెంకటేష్, మార్కెట్ యార్డు కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచనపల్లి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**పీఆర్టీయూ టీఎస్ పరిగి మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్**



**పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పీఆర్టీయూ టీఎస్ పరిగి మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన మంచనపల్లి శ్రీనివాస్‌ను అంబేద్కర్ విజ్ఞాన వేదిక, మాల మహానాడు ఆధ్వర్యంలో పరిగిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంచనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారంతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరికి ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సాధ్యమైనంత మేర సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ముత్యప్ప, జిల్లా నాయకుడు దోమ వెంకటయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సుల్తాన్‌పూర్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కడుమూర్ రాజు, ఆర్.రాములు, అంబేద్కర్ విజ్ఞాన వేదిక నియోజకవర్గ అధ్యక్షుడు రూప్‌ఖాన్‌పేట్ నర్సిములు, ప్రధాన కార్యదర్శి ఖుదవంద్‌పూర్ నర్సిములు, కార్యవర్గ సభ్యులు హన్మప్ప, రామచంద్రయ్య, శ్రీశైలం, రాజేందర్, దాసు, పరిగి మాల మహానాడు అధ్యక్షుడు నగేష్, నర్సాయగూడెం ఉప సర్పంచ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వాహకులకు మంచనపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**న్యూ బోయిన్‌పల్లిలో ఘనంగా గణపతి నవరాత్రి మహోత్సవాలు**



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** న్యూ బోయిన్‌పల్లిలో గణపతి నవరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. బాపూజీనగర్ బస్తీలో నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లంబోదరుని మండపాన్ని, అలాగే ధనలక్ష్మి కాలనీలో ఏర్పాటు చేసిన ఏకదంతుని మండపాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భక్తులు, నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, సునీల్, మహేష్, శేఖర్, మారుతి గౌడ్, బాపిరాజు, అభి, మల్లారెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటి పోరాట స్ఫూర్తి.. నేటి తరానికి ఆదర్శం!

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్**

**- ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం**



**చేవెళ్ల, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల బస్టాండ్ ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ.. నిజాం పాలనలో ప్రజలపై జరిగిన అణచివేత, రజాకార్ల అకృత్యాలను వివరించారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. ప్రజల స్వేచ్ఛ కోసం జరిగిన పోరాటం అనంతరం భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13న 'ఆపరేషన్ పోలో' చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు. విమోచన దినోత్సవం స్ఫూర్తిని నేటి యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి శ్రీకాంత్, హారిక, లోకేష్, హరికృష్ణ, చరణ్, అవినాష్, రాఘవేందర్, శ్రీశాంత్, అక్షయ, సింధు, పద్మజ, శివశ్రీ, అక్షిత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈల గ్రీనింగ్‌కు క్లీన్‌టెక్ స్వీకరణపై సీఐఐ సదస్సు



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** నగరంలో సీఐఐ నిర్వహించిన 25వ ఎనర్జీ ఎఫిషియెన్స్ సమ్మిట్-2026లో భాగంగా హెచ్ఐసీసీలో ఎంఎస్ఎంఈల గ్రీనింగ్‌పై ప్రత్యేక కార్యక్రమం జరిగిందని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీనింగ్ మార్కెట్‌ప్లేస్ పోర్టల్‌ను పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ డి.శ్రీనివాస్ నాయక్ తోకలసి జాయింట్ డైరెక్టర్ మధుకర్ బాబు, సమ్మిట్ చైర్మన్ తేజ్‌ప్రీత్ సింగ్ చోప్రా, రిచ్ డైరెక్టర్ శ్రీనివాస్ చెర్లా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సాంకేతికత, భాగస్వామ్యాలతో ఎంఎస్ఎంఈల శక్తి సామర్థ్యం, ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంచాల్సిన అవసరాన్ని ముఖ్య అతిథులు వివరించారని తెలిపారు. రాంప్ కింద రిచ్, సిఐఐ సాంకేతిక భాగస్వామ్యంతో తెలంగాణలో సుమారు 2వేల ఎంఎస్ఎంఈలకు ఆర్ఈసీపీ అంచనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని మానవత్వంతో ఆదుకున్న ఎన్ఆర్ఐ

గొల్లపెల్లి , సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)
అప్పుల బాధలు తాళలేక సింహచలం జగన్ అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామంలో చోటుచేసుకుంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తీవ్ర మనోవేదనకు గురైన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయరు, అప్పుల బాధతో కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు కోరుతున్నారు



మానవత్వంతో స్పందించిన గొల్లపెల్లి మండలం శంకర్రావు పేట్ గ్రామానికి చెందిన ఎడమల బోజేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా 25000 రూపాయలు అందించరు వారి కష్టాల్లో అండగా నిలవాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సంబంధిత అధికారులు కూడా సహాయక చర్యలు చేపట్టాలని కోరారు . బాధిత కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు ఇ కార్యక్రమం లో గుల్లకోట సర్పంచ్ మల్లేష్ గౌడ్ యూత్ నాయకులు అవారి చందు గుర్రం మల్లారెడ్డి సరసాని హన్మాంతరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## లోడ్‌కు ఇక చెక్.. 160 కేవీకి డీటీఆర్

-కొడిమ్యాలకు పెరిగిన విద్యుత్ సామర్థ్యం

కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని ఎస్ఎస్–12 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 100 కేవీ నుంచి 160 కేవీకి పెరిగింది. విద్యుత్ వినియోగం పెరగడంతో తరచూ ఎదురవుతున్న లోడ్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని డీటీఆర్ సామర్థ్యం పెంచినట్లు అధికారులు తెలిపారు.



సామర్థ్యం పెంపుతో ఆయా ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మల్యాల ఏడీఈ మహేందర్, ఏఈ భాస్కర్, ఎస్ఎల్ఐ రమేష్‌బాబు, ఎల్ఐ కొమురయ్య, ఎల్ఎం శంకరయ్య, జేఎల్ఎం మనోజ్, సిబ్బంది అజయ్, ఆనంద్, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):
మండలంలోని నాచుపల్లి,పూడూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉమా,సుధారాణి



మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే అనుబంధ పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## మోర్రపూర్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

ముస్తాబాద్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండల్ ముర్రాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మోర్రపూర్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం



నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ భూక్యా రాజు నాయక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాధవత్ రవికుమార్, వార్డు సభ్యులు జెల్ల మానస, భూక్య నరహరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గూడెంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



ముస్తాబాద్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం సెప్టెంబర్ 17న వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాధాన్యతను నాయకులు, కార్యకర్తలు వివరించారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూపీఐపై ఎండీఆర్ ఛార్జీలు వద్దు

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 17( ప్రజాజ్యోతి )
యూపీఐ ద్వారా జరిగే అర్హత కలిగిన వ్యాపారి లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ఛార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డిగురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రూ.2,000కు మించిన అర్హత కలిగిన వ్యాపారి లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధించే ప్రతిపాదన, ప్రస్తుతం అమల్లో ఉన్న సున్నా–ఎండీఆర్ విధానానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. రైల్వేలు, టెలికమ్యూనికేషన్స్, బీమా, ఇంధనం, వ్యవసాయ ఇన్‌పుట్స్ వంటి కీలక రంగాలు కూడా ఈ విధానం పరిధిలోకి వస్తాయని తెలిపారు.యూపీఐ ప్రజా పెట్టుబడులు, దేశ సమిష్టి సాంకేతిక సామర్థ్యంతో అభివృద్ధి చెందిన డిజిటల్ చెల్లింపు మౌలిక వసతిగా ఉందని అన్నారు. కార్మికులు, చిన్న వ్యాపారులు, రైతులు, వినియోగదారులు సహా కోట్లాది మంది రోజువారీ ఆర్థిక లావాదేవీలకు యూపీఐ కీలకంగా




మారిందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎక్కువ లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఒకసారి ఛార్జీల ఆధారిత విధానం ప్రవేశిస్తే భవిష్యత్తులో పరిమితులు, ఛార్జీల పరిధి పెరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సున్నా–ఎండీఆర్ విధానాన్ని బలహీనపరిచే చర్యలు దేశీయ డిజిటల్ చెల్లింపు వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు.యూపీఐని ప్రైవేటు టోల్ రహదారిగా కాకుండా ప్రజా డిజిటల్ మౌలిక వసతిగా కొనసాగించాలని అంబటి జోజి రెడ్డి కోరారు. వినియోగదారులు, వ్యాపారులకు నిజమైన సున్నా–వ్యయ యూపీఐ వ్యవస్థను కొనసాగించడంతో పాటు, డిజిటల్ చెల్లింపు మౌలిక వసతుల నిర్వహణ, విస్తరణకు అవసరమైన వ్యయాన్ని లావాదేవీలపై మోపకుండా ప్రభుత్వం పారదర్శకమైన ప్రజా నిధులు అందించాలని డిమాండ్ చేశారు. చిన్న వ్యాపారాలు, సాధారణ ప్రజలపై అదనపు భారం పడకుండా బ్యాంకులు, చెల్లింపు వ్యవస్థలోని భాగస్వాములకు స్థిరమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

## రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ఏ) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్ డాక్టర్ వి. రాజేంద్ర వర ప్రసాద్

కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి )
గురువారం కరీంనగర్‌లోని యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రుమటిక్ వ్యాధులపై అవగాహన కల్పించారు.
రుమటిక్ వ్యాధుల్లో 100కు పైగా రకాలు ఉన్నాయని, ఇవి ప్రధానంగా కీళ్లను ప్రభావితం చేయడంతో పాటు శరీరంలోని ఇతర భాగాలు, ముఖ్యమైన అవయవాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు యువత, మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు.రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఒక ఇమ్యూన్ సంబంధిత వ్యాధి అని, ఇది జీవన నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు.సాధారణంగా చేతుల్లోని చిన్న కీళ్లలో నొప్పి, వాపు, ఉదయం వేళ బిగుసుకుపోవడం వంటి లక్షణాలతో వ్యాధి ప్రారంభమవుతుందని వివరించారు. వ్యాధి ప్రారంభమైన తొలి మూడు నుంచి ఆరు నెలలు చికిత్సకు అత్యంత కీలకమైన కాలమని, ఈ సమయంలో సరైన వైద్యం అందిస్తే వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు.రుమటాయిడ్ ఆర్థరైటిస్ చికిత్సపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం



ఉందన్నారు. ఆధునిక వైద్య విధానాలతో ఎంతోమంది రోగులు వ్యాధిని నియంత్రించుకుంటూ సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు. రుమటిక్ వ్యాధులతో బాధపడేవారు పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌తో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని, ప్రాసెస్ చేసిన ఆహారం, డీప్‌ఫ్రైడ్ ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.సరైన సమయంలో వ్యాధిని గుర్తించి, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో తగిన చికిత్స తీసుకోవడం ద్వారా రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ను సమర్థవంతంగా నిర్వహించవచ్చని డాక్టర్ రాజేంద్ర వర ప్రసాద్ తెలిపారు. తద్వారా కీళ్లకు శాశ్వత నష్టం కలగకుండా, వ్యాధి తీవ్రతరం కాకుండా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ సుదీర్ రెడ్డి,రాజు పొన్నాల తదితరులు పాల్గొన్నారు.

# అస్తిత్వ పోరాటానికి ప్రతీక తెలంగాణ

సాయుధ రైతాంగ పోరాటం నుంచి రాష్ట్ర సాధన వరకు చరిత్ర

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి )
తెలంగాణ రాష్ట్రం కేవలం భౌగోళిక ప్రాంతం కాదని, అస్తిత్వ పోరాటానికి ప్రతీక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన



వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ చిత్ర మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.
1948 సెప్టెంబర్ 17న తెలంగాణ నిజాం పాలన నుంచి విముక్తి పొంది భారతదేశంలో విలీనమైన చారిత్రక రోజును ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి రాష్ట్ర సాధన వరకు జరిగిన పోరాటాలను ఆయన గుర్తుచేసుకున్నారు. తెలంగాణ కోసం పోరాడిన వీరయోధులకు నివాళులర్పించారు.జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. రైతుభరోసా కింద 1.92 లక్షల మంది రైతులకు రూ.206.82 కోట్లు జమ చేశామని, సన్నరకం ధాన్యానికి సంబంధించి 28,659 మంది రైతులకు రూ.71.17 కోట్ల బోనస్ అందించామని తెలిపారు. తొలి విడతలో 10,969 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, 8,974 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాలను జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు, ఆరోగ్యశ్రీ, మహిళా సంఘాలకు భవనాలు, భూభారతి రీసర్వే తదితర కార్యక్రమాల పురోగతిని వివరించారు. చొప్పదండిలో రూ.37 కోట్లతో 100



పడకల ఆసుపత్రి, మానకొండూరులో రూ.17.5 కోట్లతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కొత్తపల్లిలో ఆయుష్ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు.జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలకు మంత్రి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వేములవాడ పురపాలక సంఘంలో వైభవంగా 'ప్రజా పాలన దినోత్సవం'

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు

రేవంత్ రెడ్డి నాయకత్వంలో చారిత్రాత్మక దినానికి సముచిత గౌరవం: ఛైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా అధికారికంగా నిర్వహిస్తుండటం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం రాచరికపు బంధనాల నుంచి తెలంగాణ స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఘట్టం ప్రతీ తెలంగాణ బిడ్డకు గర్వకారణం అని తెలిపారు. నాటి విమోచన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను నేడు సముచిత రీతిలో స్మరించుకుంటున్నాం అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి పాలన అందించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోంది



అన్నారు. గతంలో సరైన గుర్తింపు పొందని ఈ చారిత్రాత్మక దినానికి నేడు అధికారిక స్థాయిలో పండుగ వాతావరణం కల్పించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. ప్రజాస్వామ్య ఫలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి వరకు ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే లక్ష్యంతో 'ప్రజా పాలన' సాగుతోందని అదే బాటలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు మున్సిపాలిటీ నిరంతరం శ్రమిస్తోందన్నారు. స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు



అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా

ముస్తాబాద్, సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి ):
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ నేతృత్వంలో గురువారం విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సొల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన



'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. నిజాం, రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.
సెప్టెంబర్ 17వ తేదీ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, తెలంగాణ చరిత్రలో ఈ రోజుకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. విమోచన దినోత్సవాన్ని గర్వంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, కరెడ్ల మల్లారెడ్డి, సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్ చిట్టినేని శ్రీనివాస్ రావు, కో–కన్వీనర్ దీటి సత్యం, ఉపసర్పంచ్ కోల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేశ్, వరి వెంకటేష్, కమిటీకారి పద్మ, హరిబాబు, పప్పుల శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, చందు, యాదగిరి, ప్రణవ్ సాయి, శ్యామ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం


చొప్పదండి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):
ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని,ఈ రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా "ప్రజా పాలన దినోత్సవం"గా నిర్వహిస్తోందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాల స్ఫూర్తి ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగానే నేడు ప్రజాస్వామ్య



బద్ధమైన పాలన సాగుతోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్దే లక్ష్యంగా పారదర్శక పాలనను అందిస్తున్నది అన్నారు. ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను చేరవేస్తోందని, ముఖ్యంగా నియోజక వర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాగా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్, సింగిల్ విండో ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ నిజనపురం చందు, మున్సిపాల్ ఛైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ ఛైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,మున్సిపల్ కౌన్సిలర్ లు గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్,సర్పంచులు కర్రె ప్రేమలత శ్రీనివాస్, చొక్కల్ల తిరుపతి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్,నాయకులు మునిగాల చందు,ముద్దసాని రంగన్న,ఎన్నం మనోహర్,నేరుమాట్ల మల్లేశం, కొత్తూరి శంకర్,ఈర్ల స్వామి, పేరుమండ్ల రవీందర్,మావురపు రాములు, పత్తిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్,గన్ను సంతోష్ రెడ్డి, గజంగి రాములు, గడమళ్ళ గంగారాం,సత్తు శ్రీనివాస్,నూనె చందు, మారు తిరుపతి రెడ్డి, కొట్టే చందు,జక్కుల అనిల్ కుమార్,మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా

ముస్తాబాద్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక శివకేశ ఆలయ ప్రాంగణంలో మనుమయ సంఘం ఆధ్వర్యంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి మంగళహారతులు సమర్పించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ విశ్వకర్మలు సృష్టికి మూలమని, పురాణాల ప్రకారం దివ్య ఆయుధాలు, అద్భుత నిర్మాణాలు రూపొందించడంలో విశ్వకర్మల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. విష్ణుమూర్తి గద, ఇంద్రుని వజ్రాయుధం, అర్జునుడి గాండీవ ధనుస్సు వంటి దివ్యాయుధాలతో పాటు కుబేరుడి కోసం పుష్పక విమానాన్ని కూడా విశ్వకర్మ రూపొందించినట్లు పురాణాలు



చెబుతున్నాయని పేర్కొన్నారు. విశ్వకర్మ సమాజం కళా నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో మనుమయ సంఘం ముస్తాబాద్ గ్రామ అధ్యక్షుడు ఓరగంటి సత్యం చారి, ఉపాధ్యక్షుడు దుంపేట శ్రీనివాస చారి, కార్యదర్శి ఓరగంటి నరసింహ చారి, కోశాధికారి పొనగంటి బాల నర్సయ్య చారి, గౌరవ అధ్యక్షుడు పొనగంటి రఘువీరా చారి, ప్రచార కార్యకర్త సురోజుల నరేంద్ర చారి, కోడుమోజు మహేష్ చారితో పాటు మహిళా సభ్యులు పొనగంటి సత్తెమ్మ, ఉమారాణి, దుంపేట శోభ, వి. అరుణ, విజయ, సురోజుల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో టాలెంట్ స్కూల్ ద్వితీయ స్థానం



సత్తుపల్లి సెప్టెంబర్17(ప్రజా జ్యోతి) బాలగంగాధర్ తిలక్ స్మారక, గణేశ్ ఉత్సవ సమితి రేజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ముప్పాల కావ్య, షేక్ ఆస్పియా,చిన్నంశెట్టి లాస్య శ్రీ,వంట్ల జిస్మిత శ్రీ,శీలం నాగ తేజస్విని రెడ్డి, నక్క జోష్విత్ చరణ్ లు ద్వితీయ స్థానం సాధించి,రూ.. 3 వేల రూపాయల నగదు బహుమతి, జాతీయ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలను బహుమతిగా సాధించుకున్నారు. గెలుపొందిన విజేతలను ఆలయ కమిటీ నిర్వాహకులు, టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్ లు అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ చదువుతోపాటు అనేక నైపుణ్యాలు తెలుసుకోవాలని, ప్రతిభ ఉన్న విద్యార్థులను వెలికి తీయడం పట్ల మా ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని మెచ్చుకున్నారు. ప్రతి విద్యార్థులు ఏదో ఒక టాలెంట్ తప్పనిసరిగా ఉంటుంది కాబట్టి ప్రతి పని గుర్తించి ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలి, ఆ విధంగానే విద్యార్థులు నైపుణ్యం వెలుగులోకి వస్తుందని తెలిపారు.

## ఖండాంతరాలు దాటిన మానవత్వం

★ చిన్నారి వైద్యం కోసం రూ.10 వేలు ఆర్థిక సహాయం



సత్తుపల్లి సెప్టెంబర్17(ప్రజా జ్యోతి) కోట్ల రూపాయలు ఆస్తులు ఉన్నా, కనికరించని మనసు, సహాయం చేయని మనుషులను నేటి సమాజంలో ఎందరో చూసాం, కానీ ఖండాంతరాలు దాటి మానవత్వం చాటుకున్న సంఘటన పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ రోడ్ నెంబర్ 6 వీధిలో గల నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి చార్లెస్ ఫిన్నీ బ్లడ్ క్యాన్సర్ తోటి బాధపడుతూ,సోషల్ మీడియాలో వైరల్ అయింది. తల్లిదండ్రులు నిరుపేదలకు అవడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో, దేశ సరిహద్దులు దాటి చలించి పోయిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు వారి కుమారుడు అమెరికా లో నివాసం ఉంటూ నిఖిల్ తన తండ్రికి వైద్య ఖర్చులు కోసం సహాయం చేద్దామని రూ..10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని,మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ కు అందజేశారు. ఈ విధంగా ఆర్థిక సహాయం అందజేయడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు. సహాయం చేయాలనే మనసు ఉండాలి కానీ, ఎక్కడ నుంచి అయినా సహాయం చేయవచ్చు అని, చిన్నారి త్వరగా కోలుకోవాలని, ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తడకమల్ల దేవా,గోపాల్ రావు, ఐ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ చార్లెస్ ఫన్నీ అండగా ఎమ్మెల్యే రాగమయి

★ తక్షణ వైద్య సాయం కింద రూ.. 20వేలు అందజేత



సత్తుపల్లి సెప్టెంబర్17(ప్రజా జ్యోతి) మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన చార్లెస్ ఫన్నీ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ, సోషల్ మీడియాలో వైరల్ కాగా, ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తూ ఉండగా,విషయం తెలుసుకున్న సత్తుపల్లి సైదులు సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం హైదరాబాదులో చికిత్స పొందుతుంటే కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషాలు చిన్నారి వద్దకు పంపించారు. అనంతరం వారితో ఫోన్లో మాట్లాడి ధైర్యంగా ఉండండి అండగా నేనుంటాను,ఏ ఇబ్బంది ఉన్నా ఫోన్ చేయండి అని,వైద్యానికి తక్షణ సహాయం కింద రూ..20వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చికిత్సకు అవసరమైన వైద్యం సహాయాన్ని అందిస్తానని, ప్రతి ఒక్కరూ చిన్నారి త్వరగా కోలుకోవాలని, తల్లిదండ్రులు నిరుపేదలని,చిన్నారి త్వరగా ఆయురారోగ్యాలతో కోలుకోవాలని వేడుకొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కోలాటం



సత్తుపల్లి సెప్టెంబర్17(ప్రజా జ్యోతి) శ్రీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ రోడ్డులో నవరాత్రి ఉత్సవాలలో కోలాటం ప్రదర్శన అందరిని ఆకర్షించింది. నేటి సమాజంలో ఆధ్యాత్మికత ,భక్తి భావాలు పెరిగే విధంగా సాంస్కృతి, సాంప్రదాయాలను అనుగుణంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో యువతను భాగస్వాములను చేయాలని, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సత్తుపల్లి మండల పరిధిలోని గౌరిగూడెం గ్రామానికి చెందిన కోలాట శిక్షణా గురువు కె .నాని పర్యవేక్షణలో శిక్షణ పూర్తయిన మహిళా సభ్యులచే గణపతి నవరాత్రి ఉత్సవాల విశేషాలను తెలియజేసే విధంగా రూపొందించిన పాటలకు అనుగుణంగా కోలాటం నృత్యాలు చేశారు. ఈ సన్నివేశాలను భక్తులు వీక్షించి, ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి, భక్తులు పాల్గొన్నారు.

### ఐడిఓసి కార్యాలయంలో
## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

★ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

★ ఎమ్మెల్యేలు కోరం కనకయ్యబి తెల్లం వెంకట్రావు



కొత్తగూడెం కలెక్టరేట్ ,సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి) వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఆధ్యాత్మిక భావంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విరాట్ విశ్వకర్మను దైవస్వరూపంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అపారమైన నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారని అన్నారు. కళలు, చేతివృత్తులు, నిర్మాణ రంగాలతో పాటు వివిధ రంగాల్లో విశ్వకర్మలు అందించిన సేవలు సమాజ అభివృద్ధికి



ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సమాజ నిర్మాణం, అభివృద్ధిలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనదని అన్నారు. తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజానికి సేవలందిస్తున్న విశ్వకర్మలు అభినందనీయులని తెలిపారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో విశ్వకర్మలు తరతరాలుగా అందిస్తున్న సేవలు, వారి వృత్తి నైపుణ్యం, కళా ప్రతిభ ఎంతో గొప్పవని అన్నారు. విశ్వకర్మలు తమ సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి అవసరమైన సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, బి.సి. కమ్యూనిటి సంఘనాయకులు కాపర్తి వెంకటాచారి, వారాధి సత్యనారాయణ, నామోజు గోవిందా చారి, ఎలగందుల రామాచారి, అంబుల రామాచారి, బి. సాంబయ్య, ఎస్. కృష్ణమాచారి, పొడిచేటి వెంకటాచారి ప్రముఖులు, వివిధ వృత్తులకు చెందిన కళాకారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణ

★ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

★ వ్యవసాయానికి ప్రాముఖ్యత.. రైతుల సంక్షేమానికి వెన్నుదన్ను

★ హరిత ఇంధన రాష్ట్రంగా తెలంగాణ

★ ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

★ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణహో 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీటహో వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ.343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు.రైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు.గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా తెలంగాణను హరిత ఇంధన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్ కాలువ,మున్నేరు–పాలేరు లింక్ కాలువ, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు.జిల్లాలో యంగ్ ఇండియా



ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు.జిల్లాలో తొలి దశలో 16,597 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ. 491.8 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. అలాగే పేదలకు ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.టీజీ–ఐపాస్,పీఎమ్ఈజీపీ ద్వారా రూ. 577 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి యువతకు నైపుణ్య శిక్షణ,ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబ సంక్షేమం,



ప్రతి ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్, పందిళ్లపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన ప్రజాపాలన పాట, ఎంజేపీటీబిసి, డబ్ల్యుఆర్జేసి, లంకవల్లి, దానవాయిగూడెం విద్యార్థినులు ప్రదర్శించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పాట, టీజీఎస్డబ్ల్యుఆర్ఎస్, జేసి టేకులపల్లి విద్యార్థులు ప్రదర్శించిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటపై నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనా వేణు,వెంపడి రామకృష్ణ,ఎస్కే.మహమూద్ పాషా, యన్మందుల వేణుగోపాల్ ల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు.అనంతరం వ్యవసాయ,ఉద్యానవన, డిఆర్డిఎ, సంక్షేమం, వైద్య ఆరోగ్య, అటవీ, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమం, విద్యుత్, సైబర్ నేరాలు, టిజి ఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాళ్లను డిప్యూటీ సిఎం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్,ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కృషి

★ రైల్వే, విమాన రవాణా సౌకర్యాల విస్తరణకు చర్యలు ★ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 17 ,(ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం జిల్లా ఐడిఓసీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ , చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా



జిల్లాకు విచ్చేసిన మంత్రికి జిల్లా కలెక్టర్ అంకిత్ పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రజా పాలన దినోత్సవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజన్నారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని



అన్నారు, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సాగునీరు, విద్యుత్, మార్కెటింగ్, రవాణా సౌకర్యాలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తి, పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిలో జిల్లా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీతో పాటు ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా, వైద్య రంగాల్లో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారి, రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, పాండురంగాపురం నుంచి మాల్కంగిరి వైపు రైల్వే మార్గం అభివృద్ధి ద్వారా భద్రాచలానికి రైల్వే కనెక్టివిటీ కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అమరావతి--జగదల్‌పూర్ జాతీయ రహదారిని కొత్తగూడెం, భద్రాచలం మీదుగా నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కొత్తగూడెం--ఇల్లెందు--హైదరాబాద్ మార్గాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు జిల్లాలోని ఇతర ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు ప్రయత్నాలు



కొనసాగుతున్నాయని. రహదారి, రైల్వే రవాణాతో పాటు గోదావరి నదీ మార్గం ద్వారా రవాణా అవకాశాలను అభివృద్ధి చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం. విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి,జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన వేడుకలు



చర్ల, సెప్టెంబర్ 17 :(ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ చర్ల మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో పలు సంస్థానాలు ఉండగా వాటిలో హైదరాబాద్ సంస్థానం కూడా



ఒకటని తెలిపారు. హైదరాబాద్ సంస్థానంలో రజాకార్ల పాలనలో ప్రజలపై హింసాత్మక చర్యలు కొనసాగాయని అప్పటి భారత హోంమంత్రి, ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఆధ్వర్యంలో యూనియన్ సైన్యం రజాకార్లను ఓడించి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిందని వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బి.సందీప్, జిల్లా ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు నూప లక్ష్మణ్, పర్సిక నవీన్, వెంబడి హరినాథ్, రమేష్, పరమేష్, ఆనంద్, పర్సిక వినయ్, శ్రీనివాస్ రావు, రామారావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ కార్యాలయంలో
## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

★ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్ ,సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా భద్రాద్రి జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు చాటాలి

### హైదరాబాద్‌లో ముగింపు సభలో కొడంగల్ సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి గంటి సురేష్ కుమార్

కొడంగల్ సెక్టంబార్ 17 ప్రజాజోతి న్యూస్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన మహత్తర ప్రజా పోరాటమని కొడంగల్ సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి గంటి సురేష్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో ఆయన పాల్గొనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ఫోన్ లో గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన పోరాటం దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. వేలాది మంది రైతులు, కూలీలు, ప్రజలు



తమ హక్కుల కోసం పోరాడారని, అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ పోరాటం వెనుక ఉన్న ప్రజా ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని కోరారు. భూమి, రైతు, కూలీ సమస్యలు నేటికీ కొనసాగుతున్న నేపథ్యంలో రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థులకు చారిత్రక వాస్తవాలను తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ముగింపు సభకు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు, కార్మికులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విమానాశ్రయ నిర్మాణ ప్రక్రి యను వేగవంతం చేయాలి

### సీఎం సమీక్షకు పూర్తి వివరా లతో సిద్ధంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి) అదిలాబాద్ విమానాశ్రయ నిర్మాణ ప్రక్రియను వేగవం తం చేయాలని, సీఎం సమీ క్షకు సిద్ధంగా ఉండాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అది కారులను





ఆదేశించారు.ఆది లాబాదు జిల్లాలో విమానా శ్రయ నిర్మాణ ప్రక్రియను వేగ వంతం చేసేందుకు జిల్లా కలె క్టర్ రాజర్షి షా సంబంధిత అ ధికారులతో గురువారం కలె క్టర్ క్యాంపు కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ నెల 22న రా ష్ట్ర ముఖ్యమంత్రి విమానా శ్రయ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వ హించనున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా విమానాశ్రయ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతి, భూసేకరణ, సర్వే తదితర అంశాలపై కలెక్టర్ అధికారు లతో సమగ్రంగా సమీక్షించా రు. ముఖ్యమంత్రి సమీక్ష స మావేశానికి అవసరమైన అ న్ని వివరాలు, నివేదికలను తాజా సమాచారంతో సిద్ధం చేసుకోవాలని అధికారుల ను ఆదేశించారు.ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్లో ఎ లాంటి జాప్యం లేకుండా సం బంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో త మకు అప్పగించిన బాధ్యత లను పూర్తి చేయాలని సూ చించారు. భూసేకరణ, సర్వే తదితర ప్రక్రియలను వేగవం తం చేసి, విమానాశ్రయ ని ర్మాణానికి అవసరమైన త దుపరి చర్యలను సకాలం లో చేపట్టాలని కలెక్టర్ స్ప ష్టం చేశారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ ఎస్.రా జేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రా వు, సర్వే శాఖ ఏడీ ప్రభాక ర్, ఏవో వర్ణ తదితర అధి కారులు పాల్గొన్నారు.

## మావోయిస్ట్ అసిమ్ మండల్ లొంగుబాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): మావోయిస్టు పార్టీకి పెను దెబ్బ తగిలింది. సీపీఐ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ సభ్యుడైన అసిమ్ మండల్ అలియాస్ ఆకాశ్ పశ్చిమ బెంగాల్‌లో లొంగిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇతనిపై జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలు భారీ మొత్తంలో రివార్డులు ప్రకటించాయి. జార్ఖండ్ ప్రభుత్వం ఇతని తలపై రూ.1 కోటి రివార్డు ప్రకటించగా, ఒడిశా ప్రభుత్వం రూ.1.20 కోట్లు రివార్డు ప్రకటించింది. మొత్తం మీద ఇతనిపై రూ.2.20 కోట్ల రివార్డు ఉంది.

### అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని కొడంగల్..

# ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చింది?

**రాజకీయ వేదికగా కొడంగల్‌పై కొత్త ఫోకస్..**

**ప్రజల సమస్యలపై అప్పుడెక్కడి శ్రద్ధ?**

**ఇప్పుడే ఎందుకు కోడంగల్?**

**కొడంగల్ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నందుకేనా!**

కొడంగల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ ఇప్పుడు ఒక్కసారిగా రాజకీయ పార్టీలకు గుర్తొచ్చిందా? అధికారంలో ఉన్న సమయంలో ఈ ప్రాంత ప్రజల సమస్యలు, వెనుకబాటుతనం, రైతుల కష్టాలు, నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎందుకు కనిపించలేదు? ఇప్పుడు మాత్రం కొడంగల్ కేంద్రంగా రాజకీయ సభలు, విమర్శలు, హామీలు ఎందుకు పెరుగుతున్నాయి? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి.

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొడంగల్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. కోస్గిలో 'పాంచజన్య సంకల్ప సభ' నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయనున్నట్లు ఆమె ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతోనే కొడంగల్‌ను రాజకీయ వేదికగా ఎంచుకున్నారా? అన్న చర్చ కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

**అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు?**

కొడంగల్ ప్రజలకు ఇప్పుడు ప్రధానంగా కావాల్సింది రాజకీయ ప్రసంగాలు కాదు.. తమ సమస్యలకు పరిష్కారం. సాగునీరు, తాగునీరు, రహదారులు, వ్యవసాయానికి మద్దతు, యువతకు ఉపాధి, విద్య, వైద్యం వంటి మౌలిక అంశాలపై స్పష్టమైన కార్యాచరణను ప్రజలు కోరుతున్నారు.

అయితే ఇప్పుడు కొడంగల్‌పై రాజకీయంగా దృష్టి సారిస్తున్న నాయకులు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంత సమస్యలపై ఎంత స్థాయిలో స్పందించారు? ఎన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించారు? ఎన్ని హామీలు అమలు చేశారు? అనే ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఇప్పుడు ఎందుకు కొడంగల్?**

కవిత స్వయంగా కొడంగల్‌ను కేంద్రంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై పాంచజన్య శంఖారావం చేపడతామని ప్రకటించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పలు ఆరోపణలు చేస్తూ కొడంగల్ సభలో వాటిని ప్రస్తావిస్తామని ఆమె చెబుతున్నారు. దీంతో ఈ పర్యటన వెనుక రాజకీయ లక్ష్యం



ఏమిటన్నది చర్చకు వస్తోంది. కొడంగల్ ప్రజల సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకురావడమే లక్ష్యమా? లేక ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గాన్ని రాజకీయంగా టార్గెట్ చేయడమా? అన్నది సభలో ఆమె ప్రసంగం, ప్రస్తావించే అంశాల ద్వారా స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**ప్రజల ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు?**

కొడంగల్ ప్రజలు మాత్రం తమ ప్రాంతాన్ని కేవలం రాజకీయ పోరాటానికి వేదికగా చూడకూడదని కోరుతున్నారు. ఎన్నికల సమయంలోనో, రాజకీయ సభల సమయంలోనో మాత్రమే కొడంగల్ గుర్తుకు రావడం కాకుండా.. ఏడాది పొడవునా ప్రజల సమస్యలపై రాజకీయ నాయకులు స్పందించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కొడంగల్‌కు ఎవరు వస్తున్నారు అన్నది ముఖ్యం కాదు.. కొడంగల్ ప్రజల కోసం ఎవరు ఏం చేస్తున్నారు అన్నదే అసలు ప్రశ్న.

రాజకీయ నాయకులు సభలు నిర్వహించడం ప్రజాస్వామ్యంలో సహజమే. కానీ సభల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలకే పరిమితం కాకుండా స్థానిక సమస్యలపై స్పష్టమైన పరిష్కార మార్గాలను ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు.

నిన్న అధికారంలో ఉన్నప్పుడు కనిపించని కొడంగల్.. నేడు రాజకీయ అవసరాలకు మాత్రమే గుర్తొస్తుందా? ఈ ప్రశ్నకు సమాధానం రాజకీయ నాయకులే చెప్పాలి. కొడంగల్ ప్రజలు మాత్రం మాటలు కాకుండా పని, హామీలు కాకుండా అమలు, రాజకీయాలు కాకుండా అభివృద్ధి కోరుతున్నారు

## వృత్తి నైపుణ్యాలకు పెద్దపీ ట వేయాలి

### ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదా రులు మహమ్మద్ అలీ ష బ్బీర్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి) సమాజ అభివృద్ధిలో వృత్తి నైపుణ్యాలు కలిగిన విశ్వక ర్మల పాత్ర ఎంతో కీలకమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం సముచిత ప్రాధాన్యతనిస్తోం దని ప్రభుత్వ సలహాదారు లు మహమ్మద్ అలీ షబ్బీర్



అన్నారు. గురువారం ఆది లాబాదు కలెక్టరేట్ సమావే శ మందిరంలో నిర్వ హించి న విరాట్ విశ్వకర్మ జయం తి వేడుకల్లో ఆయనముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సల హాదారులు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో శ్రమ కు, సాంకేతికతకు రూపమి చ్చిన విశ్వకర్మ సేవలు చిర స్మరణీయమని, వారి అభ్యు న్నతికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. మహనీయుల జయంతి, వ ర్ధంతి ఉత్సవాల ద్వారా భ విష్యత్ తరాలకు వారి సేవ లు తెలియజేయవచ్చని, త ద్వారా యువత మంచి మా ర్గాన్ని ఎంచుకునే ఆస్కారం ఉందన్నారు. ప్రతి ఒక్కరు జిల్లా అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని ఆకాంక్షిం చారు.సమాజానికి వెన్నుద న్నుగా నిలుస్తున్న చేతివృ త్తుల వారిని అన్నివిధాలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జి ల్లాలో విశ్వకర్మ వంశీయుల అభ్యున్నతికి, ప్రభుత్వ పథ కాలు అర్హులైన అందరికీ అందేలా తగిన చర్యలు తీ సుకుంటున్నామని తెలిపా రు. విశ్వకర్మ రుణాలను సై తం అందించడం జరుగు తుందని, యువత వారి వృ త్తిగత నైపుణ్యాలను మెరు గుపరచుకొని ఆర్థికంగా బ లపడాలని ఆకాంక్షించారు.



స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ కుల వృత్తులను నమ్ముకుని జీవి స్తున్న వారి సంక్షేమం కోసం అందరం ఐక్యంగా కృషి చే యాలన్నారు. ఇలాంటి వే డుకలు సమాజంలో ఐక్యత ను పెంపొందిస్తాయని పేర్కొ న్నారు.అంతకుముందు అ తిథులందరూ కలిసి విశ్వక ర్మ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్.రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ న ర్సయ్య, మున్సిపల్ చైర్ ప ర్సన్ బండారి అనూషా,మా ర్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సబ్ కలెక్టర్ ప్రణయ్ కు మార్, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారీ, ఈడీ మనోహర్, వివిధ సం ఘాల నాయకులు, ప్రజా ప్ర తినిధులు, అధికారులు, సి బ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## ఆదిలాబాద్ లో ఘనంగా తె లంగాణ ప్రజా పాలన దినో త్సవం

### హాజరైన ప్రభుత్వ సలహా దారు మహ్మాద్ అలీ షబ్బీర్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ లో ఘనంగా అ దికారులు, కాంగ్రెస్ పార్టీ నా యకులు ప్రజా పాలన దినో త్సవం జరుపు కున్నారు. గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ



వేడుకల లోభాగంగా కలెక్టరేట్ కార్యా లయ ఆవరణలో పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండా ప్రభుత్వ స లహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అ ర్పించారు.తెలంగాణ హాకీ అకాడమీకి ఎంపికైన 15 మంది జిల్లా క్రీడాకారులకు హాకీ స్టిక్ లను, 30 వేల నగ దును ప్రభుత్వ సలహాదా రుల చేతుల మీదుగా అంద జేసి అభినందించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా, ఎస్పీ అఖిల్ మహా జన్, ఎమ్మెల్యే పాయల శం కర్, అదనపు కలెక్టర్లు ఆర్. ఎస్. చిత్రు, ఎస్. రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూ షా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సబ్ కలెక్టర్ ప్ర ణయ్ కుమార్, అదనపు ఎస్పీ మౌనిక, ఏఎస్పీ రిత్విక్ సాయి కొట్టే, డిఎస్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్ట ణ ప్రముఖులు, ప్రజలు, త దితరులు పాల్గొన్నారు.

## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా

# భారత్



మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. చిప్ డిజైన్, అసెంబ్లీకి మాత్రమే పరిమితం కాకుండా, చిప్ తయారీ, అధునాతన ప్యాకేజింగ్, పరికరాలు, ముడి పదార్థాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాలను కలిపి పూర్తి సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని వివరించారు.భారత్ సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద ప్రభుత్వం కేటాయింపులను భారీగా పెంచిందని మోదీ తెలిపారు. మొదటి దశలో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న కేటాయింపులను 13.5 బిలియన్ డాలర్లకు పెంచినట్లు చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. దేశంలో సెమీకండక్టర్ రంగం ఎదగడం వల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు కొత్త కంపెనీలు, ఉద్యోగాలు, పరిశోధన అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో కొన్ని ప్రాంతాలపై ఉన్న ఆధారాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో భారత్‌కు ఇది ఒక పెద్ద అవకాశంగా మారుతుందని చెప్పారు. భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో గత 15 రోజుల పరిణామాలను చూస్తే అర్థమవుతుందని మోదీ అన్నారు. సెప్టెంబర్‌లో ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ జరిగిందని గుర్తుచేశారు. అక్కడ ఏజెంటిక్ ఏఐ, టోకనైజేషన్, క్వాంటం టెక్నాలజీల ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చ జరిగిందన్నారు. అదే సమయంలో దేశంలో సుమారు 3 వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. దీనివల్ల దేశవ్యాప్తంగా సరుకు రవాణా వేగం పెరుగుతుందని, లాజిస్టిక్స్ మరింత మెరుగవుతాయని తెలిపారు. మెరుగైన రవాణా వ్యవస్థ తయారీ రంగానికి మరింత బలాన్ని ఇస్తుందని మోదీ చెప్పారు. భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని అన్నారు.

### మొదలైన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ

# ఎన్నికల ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులో ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో నమోదు కావాలంటే సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసి అయి ఉండటంతో పాటు, అర్హత తేదీకి ముందు కనీసం మూడేళ్లుగా గుర్తింపు పొందిన డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగి ఉండాలి. ఈసారి ఓటర్ల నమోదులో కీలకంగా గమనించాల్సిన అంశం ఉంది. గతంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు కూడా కొత్తగా ఫారం-18 సమర్పించాల్సి ఉంటుంది అని తెలంగాణ సీఈఓ సూచించారు. అందువల్ల గతంలో ఓటు వేసినవారు తమ పేరు పాత జాబితాలో ఉందని భావించి దరఖాస్తు చేయకుండా ఉండకూడదు. దరఖాస్తుదారులు ఫారం-18తో పాటు తమ విద్యార్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలి. డిగ్రీ లేదా డిప్లొమా సర్టిఫికెట్, సంబంధిత ప్రభుత్వ రికార్డు, రిజిస్టర్డ్ గ్రాడ్యుయేట్‌కు సంబంధించిన ధ్రువీకరణ, లేదా నిబంధనలకు అనుగుణంగా ధ్రువీకరించిన మార్కుల మెమో వంటి పత్రాలను సమర్పించే అవకాశం ఉంది.గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. తెలంగాణ సీఈఓ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అదేవిధంగా సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, డిజిగ్నేటెడ్ అధికారుల వద్ద నేరుగా ఫారం-18 సమర్పించవచ్చు. పోస్టు ద్వారా కూడా సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లుకు దరఖాస్తు పంపవచ్చు. 2027 మార్చిలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితా ఈ ప్రక్రియ ద్వారా సిద్ధం కానుంది.ఓటర్ల జాబితా తుది రూపం పొందిన తర్వాత ఈ రెండు స్థానాలకు ఎన్నికల నిర్వహణకు అవసరమైన తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది. అయితే తుది ఎన్నికల షెడ్యూల్‌ను ఈ ఓటర్ల జాబితా ప్రక్రియతో కలిపి చూడకూడదు; ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ప్రకటిస్తుంది.ర్హత ఉన్న పట్టభద్రులు ముందుగానే తమ విద్యార్హత పత్రాలను సిద్ధం చేసుకోవడం, ఫారం-18ను సరిగ్గా పూర్తి చేయడం, నిర్ణీత గడువులో దరఖాస్తు సమర్పించడం కీలకం.

### 22ఏపై వదిలిపెట్టే

# ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి..

చెప్పడం చూస్తే వాళ్ల నిజాయితీ ఎంటో తెలిసిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రచారానికి కేసీఆర్‌కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక పొంగులేటి కొడుకుకి చెందిన భూములను డైవర్ట్ చేయడానికి బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్ ఫామ్ హౌస్ భూమి పేరుతో తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు కేటీఆర్. అంతే కాదు గోడలపై రాతలు రాసుకునే రేవంత్ రెడ్డికి జూబ్లిహిల్స్‌లో ప్యాలెస్ ఎలా వచ్చిందో చెప్పాలని వ్యక్తిగత విమర్శలకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై బురద చల్లి తప్పించుకోవాలని చూస్తోందని అయినా 22ఏ పై వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.రాష్ట్రంలో భూమి చట్టాలు, భూకేటాయింపుల విషయంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య గట్టి వార్ జరుగుతోంది. ఈవిషయంలో బుధవారం అసెంబ్లీలో 22ఏ పై జరిగిన చర్చలో కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులకు వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయని..? ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసి తప్పుడు పత్రాలు సృష్టించుకున్నారని అందుకోసమే ధరణిని వాడుకున్నారని రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీటుగా బదులిచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడిన కేటీఆర్ తన తండ్రి భూస్వామి అని ఆయనకు వందల ఎకరాలు ఉండకూడదా అని ప్రశ్నించారు. తాను అమెరికాలో చదువుకొని, ఉద్యోగం చేసిన డబ్బుతో భూములు కొనుక్కుంటే రేవంత్ రెడ్డి అవన్నీ అక్రమంగా రాయించుకున్న భూములని చెప్పడంపై సెటైర్ వేశారు. గోడలపై రాతలు రాసుకున్న నీకు జూబ్లిహిల్స్ లో ప్యాలెస్, నీ తమ్ముళ్లకు ఏరో స్పెస్ కంపెనీలు ఎలా వచ్చాయో చెప్పగలవా అంటూ ప్రశ్నించారు. నువ్వు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ బాబాయి ఎందుకు చనిపోయాడో చెప్పాలని కేటీఆర్ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ ఫామ్ హౌస్ లెక్కలు తేలుస్తానంటూ విచారణకు ఆదేశించిన రేవంత్ రెడ్డికి కేటీఆర్ మరికొన్ని విమర్శలు చేశారు. తన తండ్రి



ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తి, భూముల వివరాలను పొందుపర్చారని చెప్పారు. వాటిని ఒకసారి చూసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. కేవలం డిగ్రీ మాత్రమే చదివిన రేవంత్ రెడ్డికి ఇన్నీ వేల ఎకరాల భూమి, ఆస్తులు, కుటుంబ సభ్యుల పేరుతో కంపెనీలు ఎలా వచ్చాయో చెప్పగలరా అంటూ ప్రతిదాడికి దిగారు కేటీఆర్. తమ పార్టీ నేతలపై ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేస్తే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఇక సీఎం ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టకూడదని కేటీఆర్ ప్రశ్నించారు. అలాంటప్పుడు సీఎంకు ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయా.. సామాన్యులకు ప్రత్యేక చట్టం ఉంటుందా అని నిలదీశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. బుధవారం రేవంత్ రెడ్డి 22ఏ పై చర్చ అంటూ బీఆర్ఎస్ నేతలపై చేసిన భూ ఆరోపణలు చేసి విషయాన్ని తప్పుదారి పట్టించారని అన్నారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే భూ వివాదంపై సమగ్ర చర్చ జరపడానికి నెల రోజులు అసెంబ్లీని నిర్వహించాలన్నారు. తమపై ఉన్న సస్పెన్షన్‌ని ఎత్తివేస్తే బీఆర్ఎస్ సభ్యులంతా సమావేశాలకు హాజరవుతామని.. రేవంత్ రెడ్డి ఆరోపణలు, విమర్శలకు తగిన కౌంటర్ ఇస్తామని కేటీఆర్ బదులిచ్చారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967